నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | నవంబర్ 16. 2024 | www.navatelangana.com

ఆర్టీసీ బస్సు బ్రేకుల్ ఫెయిల్ ..

- క్షేమంగా ప్రయాణికులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం గుడిబండ గ్రామ దగ్గర వనపర్తి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు జాతీయ రహదారిపై అదుపుతప్పిన సంఘటన శుక్రవారం జరిగింది. బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో డ్రైవర్ నరసిం హులు చాక్యచక్యంగా రోడ్డు పక్కలోని పొలంలోకి మళ్లించడంతో అందు లో ఉన్న 51 ప్రయాణికులు క్షేమంగా బయ ట పడ్డట్లు స్థానికులు తెలిపారు.ఈ బస్సు వనపర్తి నుండి మహబూబ్ నగర్ కు వస్తుండగా ఈ సంఘటన జరిగింది. స్థానికులు డ్రైవర్ ను అభినందించారు.

బాలానగర్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ గ్రామ పంచాయతీ ప్రజలకు అందరికీ తెలియ జేయు ఏమనగా శనివారం మన 33 బై 11 కేవీ సబ్ స్టేషన్ లో మరమ్మతులు ఉన్నం దున మైంటనన్స్ పనులు ఉన్నందున రేపు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు గ్రామంలో విద్యుత్ సరఫరా ఉండదు. కావున మండల విద్యుత్ అధికారి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు అందరూ విషయాన్ని గమనించి నీటి నిలువ ఉంచుకోగలరని తెలిపారు. సెల్ ఫోన్ లు ఫుల్ చర్జింగ్ చేసుకోగలరు, విద్యుత్‌తో జరిగే మీ రోజు వారి అవసరాలు ఉదయం 10 గంటల వరకు ముగించుకోగలరు.

రాష్ట్ర బాస్కెట్ బాల్ జట్టు మేనేజర్‌గా ఫారుఖ్ ముకర్రం

నవతెలంగాణ- మహబూబ్ నగర్



చత్తీస్ఘడ్ రాష్ట్రం రాజన్ గౌ లో ఈనెల 18వ తేదీ నుంచి 22 వరకు జరిగే ఎస్‌జీఎఫ్ఐ బాస్కెట్ బాల్ అండర్-17 బాలుర జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ టోర్నీలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టుకు మేనేజర్ గా ఉమ్మడి జిల్లాకు చెందిన మహ్మద్ ఫారుఖ్ ముకర్రం (పీడీ జెడ్పీహెచ్ ఎస్-ఉర్దూ, ఆత్మకూర్) నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.ముకర్రం బాస్కెట్‌బాల్. క్రీడాకారుడిగా గతంలో పలుసార్లు రాష్ట్ర, జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొన్నారు. అదే విధంగా పలు సార్లు ఆలిండియా సివిల్ సర్వీ సెస్ క్రీడల్లో రాష్ట్ర జట్టు తరపున ఆడారు. జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్లలోపాల్గొనే రాష్ట్ర జట్లకు ఇప్పటివరకు ఐదు సార్లు కోచ్‌గా వ్యవహరించారు.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

- డీసీసీ మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి
- వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నవాబ్ పేట

కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యం అమ్ముకోవాలని, దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని డీసీసీ మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని పోమాల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని డీసీసీ మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యం అమ్ముకోవాలని, దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు.ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని సరసమైన ధర ఇస్తుంది అని తెలిపారు.దళారులకు ధాన్యం అమ్మితే ఎన్నో రకాలుగా మోసం చేసి నిండా ముంచుతారని అన్నారు.సన్నవడ్లకు,ఆర్ఎన్ఆర్ వడ్లకు 500 రూపాయలు బోనస్ సహా ఇస్తామని చెప్పారు.అనంతరం మండల కేంద్రము లోని స్టార్ ఫంక్షన్ హాలులో మాజీ ఎంపీటీసీ తులసి రాం నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామ చంద్రయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు యాదవ్ హరలింగం ముదిరాజ్ శ్రీహరి కోట్ల రాజేష్ హజహర్ అలీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ జగన్ మోహన్ రెడ్డి నవాజ్ రెడ్డి బాబర్ పీఏసీఎస్ సీఈఓ హన్మంతు చిర్ర సత్యం వెంకటేష్ గౌడ్ హమీద్ మహేక్ శంకర్ నాయక్ తులసి రాం నాయక్ అంబదాస్ నాయక్ నీలకంఠం ఎరుకల రాము చందు రమేష్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య వినోబాభావే వర్ధంతి



నవతెలంగాణ - జడ్చర్ల


మండలంలో ఘనంగా ఆచార్య వినోబాభావే వర్ధంతి ఘనంగా నిర్వహించారు.సెప్టెంబర్ 11 1895లో మహారాష్ట్ర రాయగడలో జన్మించి నవంబర్ 15 1982లో మహారాష్ట్ర వార్ధ లోమరణించారు వినో బావే 42వ వర్ధంతి సర్వోదయ మండల్ ఆధ్వర్యంలో జడ్చర్ల జడ్చర్ల మున్సిపల్ పరిధిలో గాంధీ ట్రస్ట్ ఆవరణలో తెలంగాణ సర్వోదయ మండల్ రాష్ట్ర నాయకులు భాగీ కృష్ణయ్య మాట్లాడుతూ ఆచార్య వినోబాభావే స్వాతంత్ర పోరాటంలో గాంధీఅనుచరుడుగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే 1951లో దేశవ్యాప్తంగా భూదాన ఉద్యమానికి నాయకత్వం వహించి లక్షల ఎకరాల భూమిని సేకరించి పేదలకు పంచారన్నారు.నేటి వనపర్తి జిల్లా పానగల్లు మండలంలోని మాధవరావు పల్లి లో వినొభాబావే ఆశ్రయం పొందారని, అదే విధంగా భూత్పూర్ మండలంలోని 700 ఎకరాల సేకరించి పేదలకు పంచారన్నారు. భూదాన ఉద్యమంలో సేకరించిన భూమిని పేదలకే చెందాలని తెలంగాణ సర్వోదయ మండలి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం భూదాన్ భూమిని అధికారులు బీఆర్ఎస్ నాయకులు కలిసి తప్పుడు పట్టాలు ఇచ్చారని అవన్నీ తిరిగి పేదలకు పంచాలని జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబరు 138 తెలంగాణ సర్వోదయ మండల్ ఆధ్వర్యంలో పేదలకు నివాస స్థలాలపై ఆందోళన నిర్వహించి సర్వే నెంబర్ 138 లోని భూదాన్ భూమిని పేదలకు పంచేదాకా తెలంగాణ సర్వోదయమండలి పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో దాసు, జగన్నాథం, చంద్రకాంత్, హనుమంతు ,ప్రసాద్,అజయ్, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

.విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

- ఏఈ సంతోష్

నవతెలంగాణ- నవాబ్ పేట..

మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ లు అయిన కొల్లూరు సుబస్టేషన్ లో దేపల్లి ఫీడర్,కూచూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఇప్పటూర్ ఫీడర్, నవాబ్ పేట సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రుక్కంపల్లి ఫీడర్లకు ఉదయం 09గంటల నుండి మధ్యాహ్నం 01గంటల వరకు అలాగే మధ్యాహ్నం కొల్లూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న చౌడూరు ఫీడర్,కూచూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న హన్మసానిపల్లి ఫీడర్,లోకిరేవు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న లోకిరేవు ఫీడర్లకు మధ్యాహ్నం 02గంటల నుండి 06గంటల వరకు మరమ్మత్తుల కారణంగా కరెంట్ నిలిపి వేయడం జరుగుతుందని కావున గ్రామాల ప్రజలు వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ కోరారు.



పుట్టి గింజ పేరుతో

పుట్టగొడుతున్న సీసీఐ

గోడ దెబ్బ చెంప దబ్బ తగిలినట్లుగా ఉంది రైతుల పరిస్థితి.ఈ ఏడాది అధిక వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు అరకొర వచ్చిన దిగుబడిని అమ్ముకోవడానికి పడరాని కష్టాలు పడుతున్నారు. పోట్టి పింజా పేరుతో గిట్టుబాటు ధర ఇవ్వడానికి సీసీఐ నిరాకరిస్తుంది. మార్కెట్లో ఉన్న మద్దతు ధరకు కొనుగోలు చేయలేమని ప్రైవేటు వాపారులు మొరాయిస్తున్నారు. దీంతో చేసేది లేక వ్యాపారులు చెప్పిన ధరకు రైతులు పత్తిని అమ్ముకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తేమ నాణ్యతతో సంబంధం లేకుండా సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు కోరారు.

- మద్దతు ధరకు కొనుగోలు చేయలేమంటున్న ప్రైవేట్ వ్యాపారస్తులు
- అమ్మిన తరువాత డబ్బులకు నిరీక్షణ
- తేమ లేకుండా సరుకు తేవాలనుకున్న అధికారులు
- పత్తిని అమ్ముకోవడానికి పడుతున్న రైతులు
- నాణ్యతతో సంబంధం లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి




నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పొడుగు పింజా 29.5 నుండి 30 . 5 మిల్లీమీటర్ల పొడవు ఉంటే కనీసం మద్దతు ధర 7521 లు క్వింటాలుకు వస్తుంది..తేమ సైతం 8 శాతానికి మించి ఉండరాదనే నిబంధన ఉంది. తేమ పెరిగిన కొద్దీ ధర తగ్గడమే గాక పొట్టి పింజా పొడవు తగ్గిన కొద్ది మరింత ధర తగ్గే అవకాశాలున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ లో కురిసిన భారీ వర్షాలకు పత్తి పంట అతలాకుతలం అయింది.పత్తి తీయక ముందే మొత్తం భూమిపై ఆరబోసినట్లు అయింది.అధిక వర్షాల వల్ల చేతికి వచ్చిన పంట పొలంలోనే పంట కుల్లారిపోయింది. దీంతో పొడుగు పింజా పోయి పత్తి పొట్టి పింజగా మారింది.29.5 మిల్లీమీటర్లు ఉండాల్సిన పత్తి కేవలం 20 మిల్లి మీటర్లకు పడిపోయిందన్నారు.. దీంతో మార్కెట్లో క్వింటాలు ధర రూ 5 వేలకు మించి కొనుగోలు చేయడం లేదు. సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ మద్దతు ధర ఇవ్వడం లేదు. తేమ ఉందని స్టెబుల్ రావడం లేదని సీసీఐ అధికారులు పత్తిని కొనడానికి నిరాకరిస్తున్నారని రైతులు తెలిపారు. ప్రైవేటు వ్యాపారస్తులు సైతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేయలేమని చేతులు ఎత్తేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తిలో 11 నాగర్ కర్నూల్ లో నాలుగు, అచ్చం పేటలో మూడు కేంద్రాల్లో సీసీఐ ద్వారా కొనుగోళ్ల ప్రారంభించింది. వనపర్తి జిల్లాలో ఒకటి, గద్వాలలో ఒకటి, నారాయణ పేటలో రెండు ,మహబూబ్‌నగర్లో రెండు కొనుగోలు కేంద్రాలున్నాయి. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడ తేమ పొట్టిపింజ పత్తిని కొనుగోలు చేయడం లేదు. ఈ ఏడాది వచ్చిన దిగుబడిలో 90 శాతం పొట్టి పింజనే ఉంది. పొట్టి పింజను ఇటు సీసీఐ అటు వ్యాపారులు కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తేమ లేకుండా తీసుకురావాలని పొడుగు పింజా ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు రావాలని అధికారులు చెబుతున్నారు. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు.వారు సైతం మద్దతు ధర ఇవ్వడానికి వెనకడుగు వేస్తున్నారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేశారు.నాగర్ కర్నూల్ లో మూడు లక్షల 50 వేల ఎకరాలు గద్వాలలో 1,50వేలు వనపర్తిలో 50 వేల ఎకరాలు, మహబూబ్‌నగర్ 1,50 వేలు, నారాయణపేటలో లక్ష ఎకరాలలో పత్తిని సాగు చేశారు.ఎకరాకు 15 క్వింటాలు దిగుబడి వస్తే కోటి 20 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి రావాల్సింది. అధిక వర్షాల వల్ల ఎకరాకు ఐదు కింటాలు అయినా రావడం లేదని రైతులు తెలిపారు. మొత్తం 40వేల క్వింటాలు మాత్రమే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటు దిగుబడి రాక అటు ధర లేక రైతులు లబోదిబో అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బేసరత్తుగా నాసిరకం పత్తి అనే వాదన లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.





రైతుల నుంచి బేషరతుగా పత్తిని కొనుగోలు చేయాలి



ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల పత్తికి తీవ్ర నష్టం వాటిల్లింది. వచ్చిన దిగుబడి నాసిరకంగా మారింది. పొడుగు పింజ రావడం లేదు.పొట్టి పింజ పేరుతో సీసీఐ కొనుగోలు కేంద్రాలల్లో పత్తిని కొనుగోలు చేయడం లేదు. నాణ్యతతో సంబంధం లేకుండా రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వాలి.

వెంకటస్వామి,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గద్వాల

నాణ్యమైన పత్తిని తెచ్చి మద్దతు ధర పొందండి

రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన పత్తిని ఇచ్చి మద్దతు ధర పొందాలి భీమశాతం 8 శాతం ఉండేలా చూసుకోవాలి.పొట్టి పింజ లేకుండా పొడుగు పింజ ఉండేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా వ్యాపారుల మోసాలకు లోనుకావద్దు. రైతులు పాసు పుస్తకాలతో కొనుగోలు కేంద్రాలకు రావాలి.ఆధార్ కార్డుతో బ్యాంకు ఖాతాలను లింకు చేయించుకోవాలి. అప్పుడే నేరుగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు పడతాయి.

రవికుమార్,
గ్రేడ్ వన్ సెక్రటరీ నాగర్ కర్నూల్

గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లాలో ఈనెల 17, 18 తేదీలలో జరగనున్న గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములు తో కలిసి పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్ష కొరకు జిల్లాలో 52 ఏర్పాటు చేశారు. టిజిపిఎస్‌సి జారీ చేసిన సూచనల మేరకు ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ఫూల్ ప్రూఫ్ పద్ధతి తో నిర్వహించాలన్నారు.జిల్లా అధికారులను డిపార్టుమెంటల్ అధికారులుగా నియమించినట్లు,ఒక టీమ్ గా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచుతూ వెలుతురు, ఫర్నిచర్, ఫ్యాన్లు ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మోసం జరుగుతుందని తెలిపారు. 17వ తేదీన 2 సెషన్లు, 18న ఒక సెషన్ ఉంటాయని, పరీక్ష కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్‌లకు అనుమతి ఉండదన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఆర్‌టి.సి.అధికారులు సమయానుసారంగా బస్సులు నడిపించాల న్నారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల ప్రకారం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అభ్యర్థులను మొదటి పేపర్ కు ఈ నెల 17వ తేదీన ఉదయం 8.30 గంట లకు పరీక్ష కేంద్రంలోనికి అనుమ తించడం జరుగుతుందని, 10 గంటల నుండి మధ్యా హ్నం 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. రెండవ పేపర్ మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్షకు 9.30 గంటలకు గేటు మూసివేయడం జరుగుతుందని, పరీక్ష సాగుతున్న సమయంలో ప్రతి అరగంటకు ఒకసారి షార్ట్ బెల్, పరీక్ష ముగిసే 5 నిమిషాల ముందు షార్ట్ బెల్, పరీక్ష ముగిసే సమయానికి లాంగ్ బెల్ మోగిస్తారని తెలిపారు. 18వ తేదీన ఒక పేపర్ ఉంటుందని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఈ పేపర్ కు మొదటి రోజు ఉదయం పేపర్ నిబంధనలు వర్తిస్తాయని తెలి పారు. 9.30 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండద న్నారు.అభ్యర్థులు తమ వెంట ఎలాంటి ఎలెక్ట్రానిక్ పరికరాలు, చేతి గడియారాలు, మొబైల్ లు తీసుకురాకూడదని తెలిపారు. అదనపు ఎస్పీ రాములు మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో సహాయ రీజియన్ కో-ఆర్డినేటర్ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లంబాడి తండాలను అష్టదిబ్బంధం చేసి వారి భూములు గుంజుకునే ప్రయత్నం

- రాజాపూర్ మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ ఆరోపణ
- లంబాడీలపై అక్రమ కేసులను బనాయించి కేసులు పెడతారా అంటూ మండిపాటు
- అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ -బాలానగర్

లంబాడి తండాలను అష్టదిబ్బంధం చేసి వారి భూములు గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని రాజాపూర్ మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ ఆరోపించారు. శుక్రవారం రాజాపూర్ మండలం కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మండల మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ మాట్లాడారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో దుద్యాలయం మండలం లగచర్ల గ్రామం,రోటిబండ తండా, పులిచెర్ల కుంట తండా మైసమ్మ గడ్డ తండా విధులకుంట తండా గడ్డమీద తండా హకీంపేట పోలేపల్లి ఈదులపల్లి తదితర గ్రామాల ప్రజలపై గత నాలుగైదు రోజులుగా అష్టదిగ్బంధంలో చేసి పచ్చని పొలాలలో కాలుష్య భూతాన్ని తీసుకోరావడానికి కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తుందని సుశీల రమేష్ నాయక్ మండిపడ్డారు. లంబాడి భూములపై రాక్షస పాలకుల కన్ను పడిందని ఆరోపించారు. లంబాడీల భూములు తీసుకొని ఫార్మా కంపెనీలకు ఇవ్వాలని చూస్తున్నారని, ఫార్మా కంపెనీలు ప్రైవేటు కంపెనీ లేదా ప్రభుత్వ సంబంధించిన కంపెనీలనీ నిల దీశారు. ప్రభుత్వ కంపెనీలు అయితే వందల ఎకరాలు ఉన్న పెద్దల భూములు కనిపిస్తే లేవా ? ప్రశ్నించారు. మా లంబాడి భూములే మీకు కావాలా అని ప్రశ్నించారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి

- 18న రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా రాయబారాలు
- ఎస్ఎఫ్ఐ,కేవీపీఎస్, పిలుపు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కెవిపిఎస్ ఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కురుమయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 9వేల మంది దళిత పిల్లలు ,6 వేలమంది గిరిజన పిల్లలు చదువుకుంటున్నారని అన్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 175 కోట్లు చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల పట్ల తీవ్రవివక్ష పాటిస్తున్నదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8నెలలు చెల్లించకపోగా ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా చెల్లించకపోవడం బాధ్యతారహిత్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి ,భోజనాలు కూడా పెట్టలేక పోతున్నామని తమ గోడును వెల్లబోసుకుం టున్నారు. ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణం స్పంది బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయి పడ్డ 175 కోట్ల రూపాయలను చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని లేకపోతే జిల్లావ్యాప్త ఉద్యమాన్ని పూనుకుంటామని ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, జిల్లా కమిటీలు హెచ్చరి ంచాయి. రాష్ట్రంలో గిరిజన, దళిత విద్యార్థులు ఉన్నత విద్యలో రాణిం చాలని దృక్పథంతో కార్పొరేట్ విద్యను అందించాలని తీసుకుని గత 20 సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన ఈ స్కీం ద్వారా వేలాదిమంది విద్యార్థులు తమ చదువులు చదువుతున్నారన్నారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాణిక్యం రాజు రమేష్, బన్నీ, తిరుమలయ్య, సురేష్, మనోహర్, హన్మంతు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఆరోగ్య ఉప కేంద్రం

-జనవరి నుంచి ఇప్పటివరకు ఒక రూపాయి రాలేదు



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని గుండేడు గ్రామంలో ఈ సంవత్సరం జనవరిలో పేద ప్రజల కోసం నిర్మించిన ప్రభుత్వ వైద్యశాల ఉపకేంద్రం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు.రూ. 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ భవ నం ఊరుకు ఆమడ దూరంలో నిర్మించారు. రోగు లు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లకపోవడంతో డాక్టర్లను ఆశ్రయిస్తున్నారు.ఇప్పటివరకు భవనం నిర్మించి ప్రభుత్వానికి అప్పజెప్పినప్పటికీ రూపాయి రాకపోవడంతో కాంట్రాక్టర్లు ఆవేదన చెందుతున్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే నెల లోపల డబ్బులు ఇప్పిస్తానని హామీని ఇచ్చి ప్రారంభించారు. జనవరి నెల లో ఇప్పటివరకు ఒక రూపాయి రాకపోవడంతో కాంట్రాక్టర్ ఆవేదన చెందుతున్నారు.

డబ్బులు ఇప్పించాలి

పెట్టుబడి పెట్టాము భవనం నిర్మించాం. వానికి అప్పజెప్పాం. ఇప్పటివరకు పైస రాలేదు. దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నాను.

బచ్చిరెడ్డి ,కాంట్రాక్టర్

హరిత 'హారం'

- రోడ్డు విరుపక్కల చెట్లు పెంచారు
- వైర్లు ఉన్నాయని నరికేస్తున్నారు

నవతెలంగాణ-బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని గుండేడులో రోడ్డు విరుపక్కల చెట్లు పెంచారు. వైర్లు ఉన్నాయని నరికేస్తున్నారు.ప్రభుత్వం రోడ్డు పక్కల ఉపాధి హామీ కింద మొక్కలు నాటారు. పెరిగి పెద్దవయ్యాయి. రోడ్డు ఇరు ప్రక్కన విద్యుత్ లైన్లు ఉండటంతో. విద్యుత్ సిబ్బంది రోడ్డు ఇరుపక్కల సగం వరకు చెట్లను నరికేశారు.మొక్కలు ఎవరు నాట మన్నారు పెరిగి పెద్దవైనాక ఎవరు నరికారు అన్నది ప్రశ్న. హారంలో భాగంగా పచ్చదనము పరిశుభ్రతలో గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి కాగితాల ప్రకారం వేల మొక్కలు నాటినట్లు చూపించారు.కానీ ప్రస్తుతం వైర్లకు అడ్డం వస్తున్నారని నరికేస్తున్నారు విద్యుత్ సిబ్బంది. వైర్ల కింద మొక్కలు ఎవరు నాటమన్నారు పెరిగినంక ఎవరు నరకమన్నారని బాటసారిలు ప్రయాణికులు విద్యుత్ సిబ్బందిపై మండిపడుతున్నారు. ఉపాధి హామీ కిందప్రతి సంవత్సరం కాగితాల ప్రకారం వేల మొక్కలు నాటినట్లు రికార్డులు చెబుతున్నాయి

అంతరాయం కలుగుతుందని మొక్కలు నరికం
మండల విద్యుత్ అధికారి చంద్రశేఖర్

మొక్కలు పెరిగాయి. పదుల సంఖ్యలోనే తప్పుడు తలకలో ఉపాధి హామీ లెక్కలు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని మొక్కలు నరికడం జరిగింది.

దళితుని దారుణ హత్య!

- విచారణ చేస్తున్న పోలీసులు

వనపర్తి :వనపర్తి జిల్లా పరిధిలోని రేవల్లి మండలం దళితుడిని దారుణంగా హత్య చేశారు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు... రేవల్లి మండల గొల్లపల్లి గ్రామానికి చెందిన బంకలి ఎల్లస్వామి (42) అదే గ్రామానికి చెందిన బీసీ బోయ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులతో పాటు వారి బంధువులైన ఏదుల గ్రామానికి చెందిన వారంతా కలిసి గొల్లపల్లి గ్రామానికి చెందిన బంకలి ఎల్లస్వామిని దారుణంగా హత్య చేసి బావిలో పడేసినట్లు మృతుని భార్య బంకలి రాజమ్మ వనపర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పంచానామా నిర్వహించినట్లు తెలిపారు. హత్యకు సంబంధించిన వివరాలను బాధితులు, గ్రామస్తుల నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి



నవతెలంగాణ -వనపర్తి

భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జార?ండ్‌లోని హజారీబాగ్ నుండి ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్‌ను ప్రారంభించారు. శుక్రవారం ఈ పథకం ప్రారంభం సందర్భంగా వనపర్తి ఐడీఓసి లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కు గిరిజన వసతి గృహాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ఈ పథకం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం రూ.79,156 కోట్లు ఖర్చు చేయనుంది. ప్రధాని మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి, గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా, గిరిజనుల అభివృద్ధి కోసం ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ప్రత్యేక అధికారి డిఈఈ సత్యనందం, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత సమయంలో పరీక్షకు హాజరవ్వాలి

- గ్రూప్ -3 అభ్యర్థులకు కలెక్టర్ సూచన



నవతెలంగాణ- వనపర్తి

నవంబర్ 17, 18 తేదీల్లో టీజీపీఎస్సీ నిర్వహించే గ్రూప్-3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 8312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులంతా నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నవంబర్ 17వ తేదీన పేపర్ 1 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుండగా 1:30 లోపే కేంద్రంలోకి అనుమ తించనున్నట్లు తెలిపారు. నవంబర్ 18వ తేదీన పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా,అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. నిర్దేశిత సమయం దాటిన తర్వాత, అభ్యర్థులను లోపలికి అనుమతించేది ఉండదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ సూచి ంచారు.పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు, విద్యార్థులకు చెక్ చేసి పంపడం తదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు తెలియజేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- పెబ్బేరు

వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి తెలిపారు.మంగళవారం శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్, జానంపేట గ్రామాలలోని లబ్ధిదారులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు నేరుగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.వెంకటాపూర్‌గ్రామానికి చెందిన సందీప్, జానంపేట గ్రామానికి చెందిన వెంకటేష్,ఆంజనేయులుకు చెక్కులు అందజేశామన్నారు.పేదల ఆరోగ్యాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వానికి బాధితులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కుమార్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలం కర్వేన గ్రామ కాంగ్రెస్ నాయకులు శివ రాములు కుమారుడు పవన్ కుమార్ జన్మదిన వేడుకలను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ చేత కేక్‌ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

మురుగు నీరు కాదు... భగీరథ నీరు

- రోజుల తరబడి పారుతుందని వెల్లడి
- చోద్యం చూస్తున్న అధికారులు..





నవతెలంగాణ - మదనాపురం

మదనపురం మండలంలోని తిర్మలాయ పల్లె గ్రామంలో గత రెండు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు ఇండ్ల నుండి మెయిన్ రోడ్డుపై పారుతున్న కూడా అధి ,కారులు చోద్యం చూస్తున్నట్లు స్థానికులు తెలుపు తున్నారు. మండలంలోని కొన్ని గ్రామా లకు నీరు అందక ఇబ్బందులు పడుతుంటే వస తు లున్న గ్రామంలో మాత్రం నిమ్మకు నీరెత్తి నట్లు అధికారుల తీరు ఉందని విమర్శలు గుప్పిస్తున్నారు.

లద్దె పురుగులతో రైతు దిగులు

- ఆందోళన చెందుతున్న రైతులు
- అవగాహన నామ మాత్రం
- మందులతో షికారి చేసిన పురుగులు చావడం లేదు
- రైతులు నివారణ మార్గాలు చూపాలి :రైతులు

మారిన వాతావరణ పరిస్థితులు సరైన సమయంలో పంటలకు పురుగుల మందులు పిచికారి చేయకపోవడంతో లద్దెపురుగులు స్వైర విహారం చేస్తూ ఉండడంతో పంటలకు తెగులు ఎక్కువయ్యాయని రైతులు అందని చెందుతున్నారు. వారం రోజులుగా పంటల్లో వ్యాప్తి చెందుతూ తెల్లారేసరికి తినేస్తున్న పురుగులు ఆందోళన చెందుతున్న రైతులు నివారణ మార్గాలు చూపాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. సాయంత్రం చూసిన పంట తెల్లవారే సరికి పంట ఆకులు రంధ్రాలు చేస్తూ పోతున్నాయి అని రైతులు లబోదిబోమంటున్నారు.

నవ తెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల మండలంలో 14 గ్రామపంచాయతీలో యాసంగిలో 3500 ఎకరాల మినుములు, 4500 ఎకరాల్లో వేరుశనగ పంటలు రైతులు సాగు చేయడం జరుగుతుంది.పంటలు వేసి 40 రోజులు అవుతుంది. మినుములు, వేరుశనగ పంటలకు వారం రోజులుగా లద్దె పురుగు లు విపరీతంగా వ్యాపించడం వల్ల పంటలు నష్టపోవడం జరుగుతుందని రైతులు తెలిపారు. ఉదయం చూసిన మరుసటి రోజు చూసే వరకు ఉండడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేరుశనగకు ఎకరాకు ఇప్పటి 30 వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తుంటే పంటలకు చీడపీడలు వ్యాప్తి చెంది పంటలు నష్టపోవడం జరుగుతుందని, వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో గ్రామాలు తిరిగి పంట పొలాలలో చీడపీడలపై రైతులకు అవగాహన నామ నామమాత్రం చేయడం జరుగుతుందన్నారు.. అధికారులు సిఫార్సు చేసిన మందులను ఫర్టిలైజర్ షాప్ లో దగ్గరికి వెళ్లి అడిగితే విపరీతంగా పలు రకాల మందులు రైతుల అంట గడుతూ ఇస్తున్నారని ఆ మందులను తీసుకువెళ్లి షికారి చేసిన పురుగులు చావడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. ఎకరాకు మూడు నుంచి నాలుగు వేల వరకు వ్యయంతో మందులు తీసుకువచ్చి , పంటకు నీళ్ల న తడి కట్టిన ప్రతిసారి పిచికారి చేయడం జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. మండలంలో ప్రతి క్లస్టర్ కు ఒక ఉన్నారు కానీ వారు రైతులకు సరైన సూచనలు సలహాలు ఇవ్వడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు ఏదో ఒక సారీ ఎక్కడో ఒక గ్రామంలో ఒక రైతులు పొలంలో తిరిగి ఫోటోలు దిగి మందులు పిచికారి చేయమని ప్రకటనలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు తప్ప, ప్రతి గ్రామంలో ప్రతి గ్రామంలో పంటలు సాగుచేసిన రైతుల పంట పొలాలను పరిశీలించడం లేదని రైతు సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో ఫర్టిలైజర్ షాపుల్లో పిచికారి మందుల కోసం వెళ్లిన అమాయక రైతులను నాసిరకమైన స్ప్రే మందులు ఇచ్చి రైతు లేని



మోసం చేస్తున్నారు. కొంతమంది రైతులు నాసిరకం మందులు పిచికారి చేసిన పంటలకు తెగులు తగ్గలేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. లద్దపురుగు రాత్రిపూట ఆకుల పైకి వచ్చి ఆకులను తిని వేస్తూ రంధ్రాలు ఏర్పడుస్తుందని రైతులు రాత్రిపూట పిచికారి మందులు స్ప్రే చేస్తున్న తగ్గడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా రైతులు తమ పంటలో తెగులు సోకాయన్ని ఏఈఓ లను ఫోన్ చేసి అడిగితే తాను రావడానికి వీలు కాదని అక్కడ మీటింగ్ ఇక్కడ మీటింగ్ ఉందని ఏదో సాకు చెపుతూ విధులు నిర్వహిస్తున్నారని పలువురు రైతులు చేప్పారు. వాతావరణం మార్పులు, ఎండతోపాటు కారు మబ్బులు కమ్ముకోవడం పంటలు తెగులు సోకడం జరుగు తుందని, ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తా యో లేదన్నారు.ఖర్చు చేసిన పెట్టుబడులైన వచ్చేటట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. వేల రూపాయలు తో వెచ్చించి తెచ్చిన మందులను పిచికారి చేసిన తెగులు తగ్గలేడం లేదంటే, కంపెనీ వాళ్ళు తయారు చేసే మందులు నాసిరకంగా ఉన్నాయన్నారు. ఈ మందులను పరిశీలించాల్సిన పర్యవేక్షణ అధికారులు లోప బుయిష్టంగా పర్యవేక్షించి ముడుపులు తీసుకోవడం వల్ల ఇలాంటి కల్తీ మందులు ఫర్టిలైజర్ షాపుల్లో విక్రయిస్తున్న ఆ షాపులో యజమానులపై ఆశించిన స్థాయిలో పర్యవేక్షణ లోపం వల్ల, నాసిరకం మందులు అమ్మిన ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకుపోకపోవడం, ఇష్టానుసారుగా రైతులను మోసం చేయడం జరుగుతుందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.



పంట వేసి 40 రోజులు ..



మూడు ఎకరాలలో వేరుశనగ పంట సాగు చేయడం జరిగింది . ఇప్పుడిప్పుడే పూత , ఖాతా రావడం జరుగుతుంది. లద్దె పురుగు విపరీతంగా వ్యాప్తి చెంది పంటను నాశనం చేస్తుంది. పిచికారి చేసిన తగ్గడం లేదు

తిరుపతయ్య, రైతు బొల్లారం గ్రామం



ట్రాక్టర్ పంపుతో పిచికారి చేస్తున్న రైతులు

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



మండలంలో ఆయా గ్రామాలలో వేరుశనగ, మినుము పంటలు సాగు చేసిన రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నివారణకు ఎరలు తయారు చేసుకొని ఉపయోగించుకోవాలి .10 కేజీల తవుడుకు కిలో బెల్లం పాకం కలపాలి దానిలో 100 గ్రాముల టయోతయోడియో కార్బో మందును కలిపి సాయంత్రం వేళ వంటలో చల్లాలి లద్దె పురుగు సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు దాడి చేసి పంటను తింటుంది. విషపూయరలు తయారు చేయడం వల్ల వాటిని తిని పురుగులు చనిపోతాయి. ఎకరాకు పది చోట్ల వం గల కర్రలతో పక్షిస్తావరాలను ఏర్పాటు చేస్తే పక్షులు పురుగులను గమనించి ఏది తింటాయి. దీంతోపాటు ఒక ఎకరాకు ప్రోక్సేమ్ లేదా 60 మిల్లీమీటర్ల కో రాజిన్ మందును 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి

దాకేశ్వర్‌గౌడ్, మండల వ్యవసాయ శాఖ అధికారి

దీర్ఘకాళిక ప్రణాళికతో ఉద్యమాల నిర్మాణం

- మున్సిపాలిటీల్లోనూ ఉపాధి చట్టం అమలు చేయాలి
- పేదలకు రూ. 15 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలి
- సీపీఐ(ఎం) నూతన జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- నూతన కార్యవర్గంతో ప్రెస్‌మిట్



నవ తెలంగాణ -వనపర్తి

దీర్ఘకాలిక ప్రణాళికతో ఉద్యమాల నిర్మాణం చేపట్టి స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు తెలిపారు.అఖిల భారత రాజకీయ ముసాయిదా ను సీపీఐ(ఎం) అఖిల భారత కమిటీ ఇదే విధానాన్ని కొనసాగిస్తుందని, ఏ రాజకీయ పార్టీకి లేని ఈ విధానం సీపీఐ(ఎం)కు మాత్రమే ఉందన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నూతన కార్యవర్గంతో కలిసి శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పుట్టా ఆంజనేయులు మాట్లాడారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా మూడవ మహాసభలను ఈ నెల 10 11 తేదీలలో వీపనగండ్ల మండల కేంద్రంలో వైభవంగా నిర్వహించామని తెలిపారు. మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) రాజకీయ విధానాన్ని మహాసభలకు రెండు సంవత్సరాలకు ముందే ముసాయిదాను విడుదల చేసి తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. ఆ తీర్మానం ప్రకారమే మూడేళ్ల రాజకీయ విధానాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. దీర్ఘకాలిక ప్రణాళిక ద్వారా విప్లవ కార్యక్రమాలు ఎన్నో కొనసాగించవచ్చని స్పష్టం చేశారు. ఉపాధి హామీచట్టాన్ని గ్రామాలతో పాటు పట్టణాలు మున్సిపల్ కేంద్రాలలోనూ అమలు చేయాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దినసరి కూలీలకు 600 రూపాయల కూలీ ఇవ్వాలని, బకాయి వేతనాలను చెల్లించాలని, కార్మికులకు వారం వారం కూలీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ప్రాజెక్టులు లిఫ్టులు నిర్వాసితులు ధరణి సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించి రైతు రుణమాఫీ రైతు భరోసా వెంటనే చెల్లించాలన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు దాడులను ప్రభుత్వాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. మహిళల ఆర్థిక బలోపేతం కోసం వడ్డీ లేని రుణాలు అభయహస్తం ఇంటి పని వారికి గుర్తింపు కార్డులతో పాటు సంక్షేమ పథకాలు కల్పించాలని కోరారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించి ఉపాధిని చూపించాలన్నారు. కొత్త మండలాలకు ప్రభుత్వ కార్యాలను నిర్మించాలన్నారు. కొత్త మండ లాలకు జూనియర్ కాలేజీలు మంజూరు చేయా లన్నారు. జిల్లా కేంద్రంలో వెటర్నరీ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని నిరు పేదలందరికీ ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇంది రమ్మ ఇంటి నిర్మాణం మంజూరు చేయా లన్నారు. ఇందుకోసం ప్రతి కుటుంబానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 15 లక్షల ఇంటి నిర్మాణానికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణంలో సీపీఐ(ఎం) పోరాటం ఫలితంగా 685 మంది పేదలకు పట్టాలుఇచ్చారని గుర్తుచేశారు. వారికి స్థలాలను చూపించి ఇంటి నిర్మాణానికి నిధులు అందజేయాలన్నారు. జిల్లా కేంద్రంలో జిల్లా కార్మిక శాఖ కార్యాలయాన్ని ప్రారంభించాలన్నారు. కొను గోలు కేంద్రాలలో ప్రభుత్వం హమాలీలకు కూలి రేట్లు పెంచి ఇవ్వాలన్నారు. చాటకూరీలకు ఇస్తున్న డబ్బులను ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. అటవీ భూములకు హక్కుల పత్రాలు ఇవ్వాలన్నారు. వనపర్తి మండలంలో 1185 మందికి 3200 ఎకరాల భూమిని సాగు చేస్తున్నారని, వారికి హక్కు పత్రాలు ఇచ్చి పట్టాలు ఇవ్వాలన్నారు. గ్రామీణ పట్టణాల రోడ్ల విస్తరణలో నష్టపోయిన బాధితులందరికీ పరిహారం చెల్లించాలన్నారు. రోడ్ల విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

సీపీఐ(ఎం) జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక





సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా మూడవ మహా సభలను ఈ నెల 10 11 తేదీలలో వీపనగండ్ల మండల కేంద్రంలో వైభవంగా నిర్వహించామని తెలిపారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ 19 మంది సభ్యులతో జిల్లా కమిటీ ఎన్నికయింది.ఇందులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా పుట్ట ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, సీపీఐ(ఎం) జిల్లా మాజీ కార్యదర్శి ఎం. డి జబ్బార్, డి బాల్ రెడ్డి, జీఎస్‌గోపి,ఏలక్ష్మి, మండ్లరాజు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులుగా ఎం.ఆంజనేయులు, మహబూబ్ పాషా, ఎస్ రాజు, ఎస్ రవి ప్రసాద్, బి వెంకటేష్, ఆర్ఎస్ రమేష్, మండ్ల కృష్ణయ్య, బాల్యా నాయక్, ఎస్ జితేందర్, జి వెంకటయ్య, పరమేశ్వర ఆచారి, వెంకట్ రాములు, ఎన్నికయ్యారు.

విధులు సమర్థవంతంగా నిర్వహిస్తాం

- ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ శశిధర్



నవతెలంగాణ: ప్రస్తుతం ఆత్మకూరు మున్సిపాలిటీలో ఎన్ని వార్డులు కలవు?

కమిషనర్: మున్సిపాలిటీ నందు పది వార్డులున్నాయి.

నవతెలంగాణ: మున్సిపాలిటీకి నిధులు ఎలా కొనసాగుతున్నాయి?

కమిషనర్: ఇండ్ల పర్మిషన్, ఇంటి పన్నులు, నల్ల పన్నులు వలన నిధులు సమకూరుతున్నాయి.

నవతెలంగాణ: ప్రస్తుత ఇంటింటి సర్వే ఎలా కొనసాగుతున్నది?

కమిషనర్: ప్రస్తుతం మున్సిపాలిటీ నందు 4,262 కుటుంబాలకు సర్వే కొనసాగుతున్నది.

నవతెలంగాణ: ప్రతిరోజు పారిశుద్ధ్య నిర్వహణ కొనసాగుతున్నదా?

కమిషనర్: ప్రతిరోజు ప్రధాన రోడ్లు శుభ్రం చేయడం జరుగుతుంది ,అదేవిధంగా ప్రతి మంగళ, శుక్రవారాలలో ఒక్కోవార్డులు పరిశుభ్రత ఆరోగ్యం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

నవతెలంగాణ: పట్టణంలో ప్రధాన రహదారులు నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి, ఎప్పుడు పూర్తి చేస్తారు?

కమిషనర్: పిఎఫ్ ఐడీసీ నిధులు రావలసింది. వచ్చిన వెంబడే పూర్తి చేస్తాం.

నవతెలంగాణ: పట్టణంలోని ప్రధాన రహదారులలోని లైట్లు ప్రారంభం కాలేదు, ఎప్పుడు ప్రారంభిస్తారు?

కమిషనర్: ఆరు లక్షల నిధులతో త్వరలో లైట్లు ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నాం.

నవతెలంగాణ:ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి?

కమిషనర్: మున్సిపాలిటీలోని గార్డెన్‌లో టిపార్కు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

నవతెలంగాణ: మున్సిపాలిటీలో పూర్తిస్థాయి సిబ్బంది ఉన్నారా?

కమిషనర్: మున్సిపాలిటీలో రెగ్యులర్ అసిస్టెంట్ ఇంజనీర్ లేకపోవడం వలన పనులు ఆలస్యం అవుతున్నవి. అదే విధంగా ఒక జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉన్నది.

నవతెలంగాణ: పట్టణ ప్రజలకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?

కమిషనర్: ప్రధానంగా సకాలంలో ఇంటి పన్నులు, నల్ల బిల్లులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించగలరు. అదేవిధంగా ప్లాస్టిక్ వాడకూడదని, హోటల్లో మంచి ఆహారం ఇవ్వాలి. త్వరలోనే అన్ని హోటలను తనిఖీ నిర్వహించడం జరుగుతుంది.

అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన వోల్వో బస్సు

- 15 మందికి గాయాలు
- తప్పిన పెను ప్రమాదం
- అలంపూర్ జోగులాంబకు వెళ్తుండగా ఘటన



నవతెలంగాణ- పెబ్బేరు

అదుపుతప్పి రోడ్డు పక్కకు వోల్వో బస్సు దూసుకెళ్లిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్ర సమీపంలో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజాము చోటు చేసుకున్నది. బస్సులో ప్రయాణిస్తున్న వారు అందించిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా దుర్శేడ్ గ్రామానికి చెందిన 35 మంది, పెద్దపల్లి జిల్లా ఊరంపల్లి గ్రామానికి చెందిన 14 మంది ప్రైవేటు వోల్వో బస్సులో అలంపూర్ జోగులాంబ దర్శనం కోసం వెళ్తుండగా పెబ్బేరు సమీపంలో తెల్లవారుజామున ఆరు గంటల సమయంలో బస్సు ఒక్కసారిగా రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. అది.గమనించిన డ్రైవర్ చాకచక్యంగా బస్సు బోల్తా పడకుండా అదుపు చేయగలగడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఒక్కసారిగా రోడ్డు పక్కకు బస్సు దూసుకెళ్లడంతో బస్సులో ఉన్న వారంతా ఒకరిని ఒకరు తాకుతూ సీట్లకు తాకడంతో దాదాపు 15 మందికి గాయాలయ్యాయి.వీరిలో ఐదు మందికి బలమైన గాయాలు కావడంతో వనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్వల్పంగా గాయపడ్డ వారిని పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించారు.ప్రమాద సమయంలో బస్సులో సుమారు 55 మంది ఉన్నట్లు తెలిసింది. వీరంతా కార్తీక మాసం రెండవ శుక్రవారం కావడంతో అలంపూర్ జోగులాంబ అమ్మ వారిని దర్శించుకుని గంగా స్నానం చేయాలని యాత్రకు వచ్చినట్లు తెలిపారు. బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించకపోయి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేదని యాత్రికులు తెలిపారు. బస్సు రోడ్డు కిందకు దూసుకెళ్లే ప్రాంతంలో కింద మట్టిరోడ్డు ఉండడం తో ప్రాణం నష్టం తప్పిందన్నారు. విషయం తెలుసు కున్న పెబ్బేరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని అంబులెన్స్ లో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

గాయపడ్డ యాత్రికలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

వోల్వో బస్సు ప్రమాదంలో గాయపడ్డ యాత్రికులను పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు చికిత్స పొందుతున్న యాత్రికులను జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, కృపాకర్ రెడ్డి తదితరులు ప్రమాద బాధితులను పరామర్శించారు.

ప్రజల గుండెల్లో డాక్టర్. బాలకిష్టయ్య

- స్ఫూర్తి కలిగించేలా కాంస్య విగ్రహం ఏర్పాటు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ వనపర్తి

ప్రజల మనిషిగా, ప్రజా డాక్టర్గా, మానవతావాదిగా డాక్టర్ బాలకృష్ణయ్య ప్రజల గుండెల్లోనే స్థానాన్ని సంపాదించుకున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాల కృష్ణయ్య శతజయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని విగ్రహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకిష్టయ్య తన వైద్యవృత్తితో ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలు కాపాడి ప్రజా డాక్టర్ గా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన 25ఏండ్లు సర్పంచ్, చైర్మెన్ గా పదవులు నిర్వహించి ముందు చూపుతో ఆనాడే వనపర్తికి శాశ్వత మంచినీటి పథకం ఏర్పాటు చేశా రన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి సాధించారన్నారు. అందులో మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,హైస్కూల్ తో పాటు జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేసి విద్యా వైద్యం అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థినిల కోసం ప్రత్యేకంగా మహిళా జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేశారని అన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పిం చడంలో డాక్టర్ బాలకిష్టయ్య కృషి మరువలేనిదని అన్నారు.బాలకిష్టయ్య ప్రధాన అనుచరులు బలరామ్ అనాడే ప్రజల మనిషి పేరుతో వారి జీవిత విశేషాలతో పుస్తకం ఆవిష్కరణ చేశారని తెలిపారు.మరోసారి రెండవ సంకలనం వచ్చే విధంగా కృషి చేయాలని అందుకు తన సహకారం ఉంటుందని అన్నారు. డాక్టర్. బుపేశ్ మాట్లాడుతూ బాలకిష్టయ్య వ్యక్తి కాదని ఒక శక్తి, ఒక వ్యవస్థ అని మాతో పాటు ఎందరికో వారు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. వారి పేరిట ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని, అందుకు సహకరిస్తున్న గౌరవ నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.లక్ష్మయ్య, గట్టు యాదవ్, పి.రమేష్ గౌడ్, వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్, గంధం.బాలపీరు, గంధం.పరంజ్యోతి కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచే.రవి, గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్,మతీన్, జోహెబ్ హుస్సేన్, సూర్య వంశపు.గిరి, మాణిక్యం, మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము, నందిమల్ల. రమేష్, ఆరీఫ్,పాషా,ముదుసార్, ఎన్.సుబ్బు, ఎన్.రవి,ఖాదర్, శిరిగిరి.మన్నెం, ఖాధర్షా, వజ్రాల. రమేష్, డాక్టర్. బాలకిష్టయ్య అభిమా నులు బలరాం, స్వరాజ్యం, పలుస.శంకర్ గౌడ్,గంధం.నాగరాజు మల్యాల., బాలస్వామి, అమర్నాథ్ పాల్గొన్నారు.



నిరంజన్ గౌడ్‌కు డాక్టరేట్

నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం నర్సంపల్లి గ్రామ మాజీ సర్పంచ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్‌కు శుక్రవారం డాక్టరేట్ పట్టారావడం ఎంతో ఆనందంగా ఉందని కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అణిచివేస్తూ పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పేదలకు సేవలందించిన అందుకు యువత భవిష్యత్తుపై ఆలోచన చేసి వారు క్రీడల్లో గాని, చదువుల్లో గాని తన వంతు సహాయ సహకారాలు అందించి నిస్వార్థంగా సమాజ సేవ చేసినందుకుగాను ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు ఆయన సేవలను గుర్తించి వారికి డాక్టరేట్ పట్టా ఇవ్వడం జరిగిందని వాగుదాస్ నిరంజన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అరవింద్ గౌడ్, పరశురాములు, మహేందర్, రాజు, తిరుపతి రెడ్డి, మండల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు, మండల ప్రజలు, నర్సంపల్లి గ్రామస్తులు, వివిధ పార్టీ నాయకులు అందరూ వారికి ప్రత్యేక హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

కవితకు ఒకే నెలలో రెండు ఉద్యోగాలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని కల్వకోలు గ్రామానికి చెందిన కవిత ఒకే నెలలో రెండు ఉద్యోగాలు సాధించింది. కల్వకోల్ గ్రామానికి చెందిన సాకలి పద్మ, వెంకటస్వామి కుమార్తె చాకలి వృత్తిలో ఉండి కుమార్తె అయిన కవిత విద్య పట్ల ఆసక్తి కలిగి ఉండడంతో తాము నిరుపేదలైన టీటీసీ, బీఈడీ చేయించారు. ఆమెకు ముందుగా గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం వచ్చింది. తర్వాత మొన్న రాసిన గ్రూప్-4లో రెవెన్యూ శాఖలో అసిస్టెంట్‌గా మళ్ళీ ఉద్యోగం సాధించింది. ప్రస్తుతం కవిత తెలకపల్లి గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఉంది. అలాగే తన కుమారుని కూడా 2024 డీఎస్సీలో టీచర్ ఉద్యోగం వచ్చిందని తల్లిదండ్రులైన పద్మ, వెంకట స్వాములు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తాము కష్టపడి చదివించినందుకు ఉద్యోగం ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు తమకెంతో సంతోషంగా ఉందని గర్వంగా ఉందని వారు అన్నారు. కవితకు వివాహం కూడా జరిగింది. భర్త మురళి, అత్తామామల సహకారంతో పీజీ కూడా చేస్తున్నానని ఆమె ఆనందాన్ని వ్యక్తం చేసింది. తాము కష్టపడి చదివించినందుకు కుమారుడు, కుమార్తె ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినందుకు తమకెంతో గర్వంగా ఉందని పద్మా వెంకటస్వాములు అన్నారు. బీద కుటుంబంలో ఉండి కష్టపడి చదివించి నందుకు ఫలితం సాధించినందుకు తల్లిదండ్రులు, గ్రామస్తులు వారిని అభినందించారు.

రాచూర్‌లో అన్నాచెల్లెళ్లకు గ్రూప్-4లో ఉద్యోగాలు





నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అన్నాచెల్లెలు గంగగారి శ్రీకాంత్, గంగాధరి లలితలు గ్రూప్-4 ఉద్యోగాలు సాధించారు. రాచూరు గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ వెంకటేష్ కొడుకు, కూతురు గురువారం వెలుబడిన గ్రూప్-4 ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. గంగధారి శ్రీకాంత్ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని భూపరిపాలన శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా, కూతురు గంగధారి లలిత ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగాలు సాధించారు. కుమారుడు, కూతురు ఉద్యోగాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బీసీ వసతి గృహ విద్యార్థులకు క్రీడలు



నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర కమిషనర్ బీసీ వెల్ఫేర్ ఆదేశానుసారం జిల్లా బీసీ డెవలప్‌మెంట్ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు నాగర్‌కర్నూల్ జిల్లాలోని 28 వసతి గృహాల విద్యార్థులకు క్రీడలను నిర్వహించారు. సహాయ వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీరామ్ పర్యవేక్షణలో క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, 100 మీటర్ల పరుగు పందాల పోటీలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు, వసతి గృహాల అధికారులు, సిబ్బంది వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు



నవతెలంగాణ-వంగూరు

కార్తీక పౌర్ణమి సందర్భంగా వంగూరు మండల కేంద్రంతో పాటు దిండి, చింతపల్లి, రంగాపూర్, పోల్కంపల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాలలో భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. ఈ సందర్భంగా దిండి, చింతపల్లి గ్రామంలో ఉన్న శివాలయం దగ్గర పండితులచే శివ పార్వతి కళ్యాణం నిర్వహించి, అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాలు మామిడి తోరణాల మంత్రోచ్చారణ మధ్య మంగళ వాయిద్యాలతో కళ్యాణం జరిపించారు. అనంతరం వడిబియ్యం పోశారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 800 మందికి అన్నదానం చేశారు. ఆలయ నిర్వాహకులు విష్ణుమూర్తి, మాజీ ఎంపీపీ భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సరితా, రవీందర్ రెడ్డి, మధు, పరమేశు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ఐ కాల్వ తెగి నీళ్లు వృధా..

నవతెలంగాణ-వంగూరు



కేఎల్ఐ కాల్వ ద్వారా నీరు సమృద్ధిగా పారి రైతులకు మేలు జరుగుతుంది అనుకుంటే పొరపాటు అని రైతు గెల్వాల్ రావు తెలిపారు. మండల పరిధిలోని శ్రీ గోల్డ్ వెంచర్ సమీపంలో ఉన్న కేఎల్ఐ కాల్వ తెగిపోవడంతో పెద్ద ఎత్తున నీరు వృధాగా పోవడంతో ముందుకు ఉన్న మిగతా రైతుల పరిస్థితి ఏంటి అని వారు ప్రశ్నించారు. రోజురోజు ఎక్కడో ఒక దగ్గర కాలువ తేగడం అంటే కే ఎల్ ఐ అధికారుల నిర్లక్ష్యమే కారణమని అంటున్నారు. కే ఎల్ ఐ కాలువ ద్వారా వచ్చే నీరు పల్లి పంట సాగుకు ఉపయోగపడుతుంది అనుకుంటే కాల్వ తెగడంతో పల్లి పంట ఎండిపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని వెంటనే ఈ కాల్వ మరమ్మతులను చేపట్టాలని కోరారు.

వద్దురా బాబు ఈ 'దుర్వాసన'

- ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న డంపింగ్ యార్డ్

నవతెలంగాణ-పెంట్లవెల్లి





పెంట్లవెల్లిలో సేకరించినటువంటి చెత్తను పెంట్లవెల్లి నుండి మంచాలకట్ట మాదస్వామి నగర్ గ్రామాలను కలుపుతూ ఉన్న ప్రధాన రహదారి ప్రక్కల డంపింగ్ యార్డులో డంపు చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు కొంత మేర ఆక్రమించిన డంపు ప్రస్తుతం రహదారి పక్క వరకు చేరింది. పక్కనే మశమ్మ కొలువై ఉండటంతో ప్రతి



ఆదివారం పదుల సంఖ్యలో భక్తులు వచ్చి కోళ్లను దేవతకు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటుంటారు. అందులో భాగంగానే అక్కడే ఆహార పదార్థాలను వండుకొని భుజిస్తారు. కానీ ప్రస్తుతం ఇటువంటి కార్యాచరణకు వీలు లేకుండా ఆ డంపింగ్ యార్డ్‌లో చెత్త పెరిగి దాని దుర్వాసన భక్తులను ఎంతగానో ఇబ్బంది పెడుతుంది. డంపింగ్ యార్డ్‌లో చెత్త క్రమక్రమేనా పెరుగుతూ వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. సెగ్రిగేషన్ షెడులు ప్రభుత్వం నిర్మించినా వాటి ఉపయోగం ఏమాత్రం కనిపించడం లేదు. తడి పొడి చెత్త కలిసిన ఈ దుర్వాసన వలన ప్రయాణికులు అస్వస్థతకు గురికావడం లాంటి సమస్యలు కూడా చోటు చేసుకుంటున్నాయి.

ఆ మార్గాన వెళ్లాలంటే భయం కలుగుతుంది..



గతంలో డంపింగ్ యార్డ్ వలన ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదు. కానీ ప్రస్తుతం ఆ డంపింగ్ యార్డు చెత్త దుర్వాసన తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. ఆ మార్గాన వెళ్లాలంటే భయం కలుగుతుంది. ఆ దుర్వాసన వలన ఎప్పుడు ఎటువంటి అనారోగ్య సమస్యకు గురి కావలసి వస్తుందో అని బుగులు పుడుతుంది.

- సంజన్న మాధవ స్వామి నగర్

సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి..



నిరంతరం ఒక రోజులు మూడు నుంచి నాలుగు సార్లు పెంట్లవెల్లి నుంచి మంచాలకట్టకు ప్రయాణిస్తాను. గతంలో డంపింగ్ యార్డ్‌లో చెత్త యొక్క పరిమాణం చాలా తక్కువగా ఉండి దుర్వాసన యొక్క ప్రభావం అంతగా చూపేది కాదు. ప్రస్తుతం ఈ దుర్వాసన యొక్క ప్రభావం తీవ్రస్థాయిలో ఇబ్బంది కలిగిస్తుంది. ఈ దుర్వాసన వలన నేనే రెండు నుంచి మూడుసార్లు అస్వస్థతకు గురయ్యాను. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

- కురుమయ్య మంచాలకట్ట వాహనదారుడు

600 కేజీల నల్లబెల్లం, 50 కేజీల అలాం పట్టివేత

నవతెలంగాణ-తెలకపల్లి

అక్రమ నాటుసారా తయారు చేయడానికి తీసుకువెళ్తున్న నల్ల బెల్లం, అలాములను పక్కా సమాచారంతో శుక్రవారం టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రి ఆదేశాల మేరకు జిల్లా, మండల ఎక్సైజ్ శాఖ అధికారులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి బ్యాగులలో 600 కేజీల నల్ల బెల్లం, నాటుసారా తయారీకి వాడే 50 కిలోల అలాంను స్వాధీనం చేసుకోవడంతోపాటు ఎక్సైజ్ సీఐ రాజ్యలక్ష్మి తెలిపారు.



వారు అందించిన వివరాల ప్రకారం (టీఎస్31 టీఏ7276) నంబర్ గల టాటా ఏంట్రా పికప్ టవాచ్ వాహనంలో ప్రతాప్, సుధాకర్ అనే వ్యక్తులు పెద్దకొత్తపల్లి మండల కేంద్రం నుంచి తరలిస్తుండగా తెలకపల్లి మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేయగా బ్యాగులలో 600 కేజీల నల్లబెల్లం, 50 కిలోల అలాంలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎక్సైజ్‌తో పాటు ఎక్సైజ్ సీఐ రాజ్యలక్ష్మి ఎక్సైజ్ ఎస్సై అరుణ, కానిస్టేబుల్‌లు రాఘవేందర్, రవీందర్ గౌడ్, మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వాల్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-కందనూలు



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అభయహస్తం-కామరెడ్డి బీసీ డిక్లరేషన్‌లో మొదటి అంశం అయిన బీసీ రిజర్వేషన్ అంశానికి చర్యలు చేపట్టి కులగణన సంపూర్ణంగా పూర్తిచేసి బీసీల రిజర్వేషన్లు కూడా బీసీల జనాభా ప్రాతిపదికన పెంచాలని, పెరిగే రిజర్వేషన్లలో ముదిరాజుల జనాభాకు తగట్లు వాటా ఇవ్వాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నూకం వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ముందు ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్ట మొదటిసారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం ఈనెల 21న ఆవిర్భవించిన సంఘమే తెలంగాణ ముదిరాజ్ మహాసభ అని తెలిపారు. గత 28ఏళ్లకు భిన్నంగా 10ఏళ్ల ప్రయాణంలో సాధించినవి ముదిరాజుల జెండాను బలంగా ముందుకు తీసుకోపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 21న ప్రతి గ్రామంలో పట్టణంలో జిల్లా కేంద్రం, రాష్ట్ర కేంద్రంలో ముదిరాజ్ జెండా ఎగరవేయాలని, ర్యాలీలు సంబరాలతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకో వాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పించాలని కోరారు. ముదిరాజుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేస్తూ ప్రకటించి నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ దానికి రూ.50కోట్లు మాత్రమే కేటాయించారని, మా సంఖ్య పరంగా కూడా ఆలోచించి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. కార్యక మంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి సందు యాదగిరి, కార్యదర్శి మల్లేష్, జిల్లా మత్స్యశాఖ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు తుమ్మల ఆల్లోజి, డైరెక్టర్‌లు గొడుగు బానుచందర్, వెంకటయ్య, మస్కూరి బంగారయ్య, రాము, మంజుల, ముదిరాజ్ సంఘం నాయకులు బాషమోని సైదులు, బయ్య వెంకటస్వామి, గొడుగు సహ దేవుడు, గూళ్ళ హరికృష్ణ, పెద్దకొత్తపల్లి మండల మత్స్యకారుల సంఘం మండల అధ్యక్షుడు గడ్డి కోఫుల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి గట్టు ఆంజనేయులు, కార్యదర్శి పుట్ట ఆంజనేయులు తదితరులున్నారు.

జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్

నవతెలంగాణ-కందనూలు



బీసీ జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ నాయకత్వంలోని ప్రభుత్వం 2025లో చేపట్టబోయే జనగణనతోపాటు 'సమగ్ర కుల గనణ' చేపట్టాలని తెలిపారు.

దేశవ్యాప్తంగా బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గనణలో బీసీ కులాల ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, యువజనులు ఉద్యోగులు, బీసీ కులాల మేధావులు, సంఘాల నాయకులు కుల గణనలో పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణనలో 139 బీసీ కులాలకు చెందిన ప్రజలు ఎక్కడికక్కడ తమతమ కులాల జనాభా లెక్కల వివరాలను ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు సమగ్ర కులాల సమాచారం అందజేయడం ద్వారా విజయ వంతం చేయాలన్నారు. కుల గనణ జరిగితే హిందూ సమాజం ఐక్యత దెబ్బతింటుందని బీజేపీలోని అధిపత్య కులాల కు చెందిన నాయకులు చేస్తున్న గోబెల్ ప్రచారాన్ని బీసీ కులాల ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల జనాభా లెక్కలు లెక్కించి వారి జనాభా దామా షా ప్రకారం స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు పెంచుతుంటే హిందూ సమాజ ఐక్యత ఎక్కడా దెబ్బతిన్నదో బీజేపీ పెద్దలు సమాధానం చెప్పాలన్నారు.

సమగ్ర కుల గనణను వ్యతిరేకిస్తున్న బీజేపీని బీసీ కులాల ప్రజలు నిలదీయాలి..!


2014లో కేంద్రంలో అధికారంలోకి రాకముందు దేశవ్యాప్తంగా సమగ్ర కుల గనణకు డిమాండ్ చేస్తూ పార్లమెంట్‌లో ఆందోళన చేసిన బీజేపీ కేంద్ర నాయకత్వం తీరా అధికారంలోకి వచ్చాక మాట మార్చింది.

నేను కూడా బీసీనే అని చెప్పుకునే భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ 15శాతం ఉన్న అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించారు తప్ప, దేశ జనాభాలో దాదాపు 60 శాతం ఉన్న బీసీ కులాలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి కదా మొన్నటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించిన బీజేపీ కుల జనగణన, స్థానిక సంస్థల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లను సమర్థిస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం సమగ్ర కుల గనణ ఎందుకు నిర్వహించడంలో రాష్ట్ర బీజేపీ నాయకత్వం, కేంద్ర నాయకత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదో తెలంగాణ ప్రజలు ముఖ్యంగా బీసీ కులాల ప్రజలు ఆలోచించాలన్నారు.

ఘనంగా ఎంబి చర్చ్ మహిళల ఉజ్జీవ సదస్సు

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని ఎంబి చర్చి ఆవరణలో ఆ చర్చి మహిళలు ఉజ్జీవ సదస్సు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కేంద్రం నుంచి పాస్టర్ సఫియా ముఖ్య ప్రసంగికులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంబి చర్చ్ చైర్మన్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ స్త్రీల ఉజ్జీవ సదస్సుకు వివిధ ప్రాంతాల నుండి హాజరైన వారందరికీ స్వాగతం పలుకుతూ ఇలాంటి ఉజ్జీవ సదస్సు నాగర్‌కర్నూల్ ఎంబి చర్చి చరిత్రలో జరగలేదన్నారు. అనంతరం పాస్టర్ సఫియా మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎంబి చర్చ్ మహిళల ఉజ్జీవ సభలో తాను పాల్గొనే అవకాశం కల్పించినందుకు ముందుగా దేవాది దేవుడికి కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సంఘాలలో మాత్రమే కాకుండా సమాజంలో స్త్రీల పాత్ర ఎంతో ప్రాధాన్యమైనదన్నారు. ప్రతి ఒక్కరూ



దేవునికి తమ విన్నపాలు కన్నీటి ప్రార్థన ద్వారా విన్నపించుకోవాలన్నారు. తమ తమ జీవితాలలో తగ్గింపు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంబి చర్చి మహిళలు, చర్చ్ కమిటీ వారు, యవనస్తులు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కౌండిన్య మహర్షి జయంతి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జై గౌడ ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం కౌండిన్య మహర్షి జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా జై గౌడ ఉద్యమ మండల అధ్యక్షుడు అధ్యక్షులు టంటం యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులానికి మూల పురుషుడు కౌండిన్య మహర్షి అని, ఆయన కార్తీక మాసం పౌర్ణమి రోజు జన్మించాడన్నారు. కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ నాయకులు సింగోటి గౌడు, మోహన్ గౌడ్, లింగస్వామి గౌడు, చక్రి గౌడు, వెంకటేష్ గౌడ్, నిరంజన్ గౌడు, పరశురాం గౌడ్, వెంకటేష్ గౌడ్, వినోద్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఎర్రగడ్డ కాలనీలో మహిళలచే కార్తీకదీపం ఆరాధన తులసీ దామోదర పూజలుచేశారు. కార్యక్రమంలో



జ్యోతి గౌడ్, సునిత గౌడ్, కల్పనా, భాస్కర్ గౌడ్, రమాదేవి, యశోద, నిర్మల, కవిత, పుష్ప, చంద్రకళ, సుధ కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని గుండాల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో గిరిజనుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్స ముండా జయంతి వేడుకలు శుక్రవారం ప్రభాకర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో గుండాల గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్దీప్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన ప్రజలతో కలిసి సైనిక విప్లవం సృష్టించిన గొప్ప వీరుడు, స్వతంత్ర సమరయోధుడు బిర్సాముండా అని కొనియాడారు. అలాగే ఆయన జన్మదినం నవంబర్ 15న దేశవ్యాప్తంగా జన జాతీయ గౌరవ దివాస్‌గా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పర్వత రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుమన్, భాస్కర్, రీనా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండాలలో కార్తీక పూజలు..

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని గుండాల అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులు పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని పుణ్య స్థానాలు ఆచరించి రామలింగేశ్వర స్వామి దర్శనం పూర్తి చేసుకున్నారు. అనంతరం ఆలయ సమీపంలో కార్తీక దీపాలు ఏర్పాటు చేసి బజనలు చేశారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గుడ్ల నర్వ గ్రామానికి చెందిన వట్టెం అరవింద్ గత కొన్ని రోజులనుంచి అనారోగ్యానికి గురై హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు సమాచారం తెలుసుకొని మెరుగని వైద్య చికిత్స కోసం ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసీ లెటర్‌ను బాధితుని తండ్రికి వట్టెం లక్ష్మయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా గుడ్ల నర్వ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లేట్ల బాలస్వామి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్.మన్యం, ఉప్పరి సంజీవ, లక్ష్మీ కాంతారవు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా అనిల్ రెడ్డి

- కాంగ్రెస్ మండల నాయకులు

నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని సంకల్పంతో మండలంలో మృతి చెందిన కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందించి జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అండగా నిలుస్తున్నారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన వంగూరి లక్ష్మయ్య(50) అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ మండల నాయకులు రాచాలపల్లి శ్రీధర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల నాయకులు తలసాని అనిల్ రెడ్డి మృతుని భార్యకు స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.అలాగే ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన బక్క బాలకృష్ణయ్య కుమారుడు బక్క చంద్రశేఖర్(24) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దారా బంగారయ్య ద్వారా తెలుసుకున్న జననేత, రాష్ట్ర నాయకులు తలసాని అనిల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగయ్య, రాధాకృష్ణ, వెంకటయ్య, రాజు, అంజి, శివరాములు, బంగారు, ప్రవీణ్, కటికం రాజుగౌడ్, నరేష్ యదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
శనివారం | నవంబర్ 16, 2024 | www.navatelangana.com

రక్తదానం



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కు చెందిన సుధారాణి పాలమూరు జిల్లా ఏరియా ఆస్పత్రిలో డెలివరీ కోసం అడ్మిట్ అయ్యారు. రక్తం తక్కువగా ఉండటంతో ప్రసవం చేయడం కష్టంగా ఉందని డాక్టర్లు తెలుపగా . వెంటనే హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కి తీసుకెళ్లండి. లేదంటే ఆసుపత్రిలో ఏబీ నెగటివ్ బ్లడ్ కావాలి అని డాక్టర్స్ తెలుపడంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో రక్తం ఎక్కడ దొరకక పోవడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్‌ని ఆశ్రయించారు. దీంతో చిన్నరెడ్డి వెంటనే స్పందించి రాత్రి 12:30 గం సమయంలో రక్తదానం చేశారు. ఆపరేషన్ అనంతరం సుధారాణి ఆడపిల్లకు జన్మనిచ్చింది. కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, జిల్లా ప్రెసిడెంట్ శివ, కానిస్టేబుల్ మహేష్‌నాయుడు,డాక్టర్‌అమీన్, శ్రీను, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గ్రూప్ -4లో మెరిసిన రైతుబిడ్డ



నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రూప్ ఫోర్త్ ఫలితాలలో మండలం మొగ్దూంపూర్ గ్రామానికి చెందిన జంజర్ల నర్సిములు, శంక్రమ్మల కుమార్తె జె.శ్వేత గ్రూప్ -4 ఫలితాలలో ప్రతిభ కనబర్చారు. నారాయణ పేట జిల్లా మాట్రాన్/మేట్రన్ - కమ్ - డైరెక్టర్ , మహిళా అభివృద్ధి శిశు సంక్షేమంలో స్టోర్ కీపర్ ఉద్యోగం సాధించారు. ఈమె కోటి ఉమెన్స్ కాలేజీలో బీఏ ఉస్మానియా యూనివర్శిటీలో పీజీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేశారు. సొంత జిల్లాలోనే ఉద్యోగం రావడం పట్ల గ్రామ పెద్దలు శివ, రాజు, నారాయణ, ఆంజనేయులు,అశోక్ తోపాటు జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా ఒక ప్రకటన హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో శుక్రవారం కార్తీక పౌర్ణమి ను ఘనంగా భక్తులు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి దీపి కాంతులు వెలిగించారు తమతో పాటు ప్రజలందరూ జీవితాల్లో కొత్త వెలు గులు నిండాలని భక్తులు ఆక్షేశిస్తూ పూజలు పూజలు చేసి దేవుని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందేన్ పల్లి గ్రామంలో శుక్రవారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టీడీపీ పార్లమెంటు హడ్ హక్ కమిటీ మెంబర్ కందేన్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ రాములు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ టీడీపీపై స్వర్గీయ ఎన్టీఆర్ పై అభిమానం ఉన్న నాయకులు, కార్యకర్తలు టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. యావత్ తెలుగువారి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో సభ్యత్వం తీసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. తెలంగాణ గడ్డపై పుట్టిన తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీని తెలంగాణలో పూర్వ వైభవం తీసుకురావడానికి తెలుగుదేశం పార్టీ అభిమానులు , నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని , సభ్యత్వం రుసుం రెండు సంవత్సరాలకు రు.100 సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు ఏదైనా ప్రమాదం జరిగిన ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.కార్యకర్త చనిపోతే అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు వస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టీడీపీ పార్లమెంటు హడహక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ అశప్ప , అంజిలప్ప, శివకుమార్ , అంజప్ప , గంగమ్మ , అంజి , చిన్నయ్య పాల్గొన్నారు.

అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్..
విగ్రహాల ఆవిష్కరణ



నవ తెలంగాణ - ఇటిక్యాల

మండలంలోని షాబాధ గ్రామంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతీతులుగా ప్రొఫెసర్ ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఖాసీం, దళిత సామాజిక కార్యకర్త అడ్వకేట్ కదిరే కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రో " ఖాసీం మాట్లాడుతూ షాబాధ గ్రామంలో మంచి చదువులు చదువుకున్న వ్యక్తులు మేధావులు ఉన్నారని, ఈ గ్రామం దాదాపు 40 సంవత్సరాల క్రితం నుంచి చరిత్ర కలిగిన గ్రామం అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు దళితులు దళితులుగా కాకుండా పులులుగా జీవించమని, మన నాయకులు ఆ రోజు దళితులకై శ్రమించి రిజర్వేషన్లు సాధించడం వల్లే మనం ఈ రోజు ఉన్నత స్థానాలలో జీవిస్తున్నామని చెప్పారు. కదిరే కృష్ణ మాట్లాడుతూ అణగారిన కులాలకు మాత్రమే రాజ్యాంగం రాయలేదని భారతదేశ ప్రజలందరికి అనుకూలంగా రాశాడని, కొందరు దానిని తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. ఆ రాజ్యాంగం వల్ల చట్టసభల్లో హక్కులు పొందడం లేదా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు మైరాముడు, బాలకృష్టారెడ్డి తిమ్మారెడ్డి ,హెడ్మాస్టర్,ఇమ్మనియెల్,మోహన్, ప్రభాకర్,ఉదయ్ కిరణ్, మధుసూదనబాబు, ఏఎస్ఐ జయన్న, కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, పోతురాజు సోమనాద్రి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు-4కు అభ్యర్థుల ఎంపిక

నవతెలంగాణ- అలంపూర్

టిజిపిఎస్సి విడుదల చేసిన గ్రూప్ ఫోర్ ఫలితాల్లో అలంపూర్ మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన ఇద్దరు అభ్యర్థులు ఎంపికయ్యారు. బీ.మహేష్ కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా, జీ వెంకటేష్ సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్ డిపార్ట్మెంట్‌లో రికార్డు అసిస్టెంట్ గా ఎంపికయ్యారు. గ్రామం నుంచి ఇద్దరు అభ్యర్థులు గ్రూప్-4కు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పుస్తక ప్రదర్శన



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన పుస్తక ప్రదర్శనకు చక్కటి స్పందన లభించింది. 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వివిధ రకాలైన పుస్తకాలను ఏర్పాటు చేయగా, పెద్ద ఎత్తున విద్యార్థులు, యువతీ, యువకులు, ఉపాధ్యాయులు సందర్శించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పుస్తకాలను చదవడం వల్ల విజ్ఞానం పెరుగుతుందని, పోటీ పరీక్షల్లో రాణించే అవకాశం లభిస్తుందన్నారు. నిత్యం పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయంలోని వివిధ రకాలైన పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎస్. శిల్ప, సిబ్బంది రఘు, శ్రీకాంత్, ట్రస్మ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ ఖదీర్, రాజేష్, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్టెనో, టైపిస్ట్, రికార్డు అసిస్టెంట్ పోస్టులకు ..
దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా న్యాయ సేవాదికార సంస్థ నారాయణపేట లో స్టెనో, టైపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టెనో టైపిస్ట్ 1 జనరల్, రికార్డ్ అసిస్టెంట్ 1 పోస్ట్ జనరల్, డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ద్వారా భర్తీకి అభ్యర్థులు రిజిస్టర్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా ఈ నెల 30 సాయంత్రం 5 గంటలలో గా చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు ప్రాంగణం నారాయణపేట కార్యాలయంకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. స్టెనో,టైపిస్ట్, పోస్ట్ కు యుజిసి గుర్తింపు పొందిన ఏదేని డిగ్రీ, 120 w.p.m వేగంతో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్ హయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణులై ఉండాలని,ఇంగ్లీష్ షార్ట్‌హ్యాండ్ హయ్యర్ గ్రేడ్‌లో అందుబాటులో లేకుంటే, ఇంగ్లీషులో షార్ట్‌హ్యాండ్ లోయర్ గ్రేడ్ పరిగణించబడుతుంది. ఆంగ్లంలో హయ్యర్ గ్రేడ్‌లో టైప్‌రైటింగ్‌లో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. 45 w.p.m వేగంతో, అందుబాటులో లేకుంటే ఆం గ్లంలో టైప్‌రైటింగ్ హైయర్ గ్రేడ్ ఆంగ్లంలో టైప్ రైటింగ్ లోయర్ గ్రేడ్ పరిగణించబడుతుంది. కంప్యూటర్ ఆపరేటర్ లో పరిజ్ఞానం లేదా అర్హత కలిగి ఉండాలి. రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ కు స్టేట్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్వహించే ఎస్.ఎస్.సీ పాసై ఉండాలని,

లేదా ఉన్నత విద్య, టెక్నికల్ అర్హతలు ఉంటే ఒరిజినల్ సర్టిఫికెట్ దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు 18 సంవత్సరాలు పూర్తయి సెప్టెంబర్ ఒకటి 2024 నాటికి 34 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు.

ఎస్సీ, ఎస్ టీ , బీసీ, ఈ డబ్ల్యు ఎస్లకు 5 సంవత్సరాల సడలింపు, వికలాంగులకు 10 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్ మెను తెలంగాణ స్టేట్ అండ్ సబర్డినేట్ సర్వీస్ రూల్స్ ప్రకారం ఉంటుందని తెలిపారు.అభ్యర్థులు దరఖాస్తుతో ఓ.సీ, బీ.సీ. అభ్యర్థులు రూ. 800లు డీడీ, ఎస్సీ, ఎస్ టి అభ్యర్థులు రూ. 400లు డీ.డీ రూపంలో "ది సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, నారాయణపేట" పేరున చెల్లిం చాలని పేర్కొన్నారు. అభ్యర్థులకు రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ టైపిస్ట్ /స్టెనో గ్రాఫర్ పోస్ట్ కు నిర్వహించి ఓరల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు, రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ కు రాత పరీక్ష, ఓరల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు పూర్తి వివరాలకు జిల్లా కోర్టు వెబ్‌సైట్ (http:/ ecourts.gov.in/ Narayanpet) ద్వారా తెలియజేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- హెడ్ కానిస్టేబుల్ బాల్‌రాజు



నవ తెలంగాణ - నారాయణపేట

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హెడ్ కాని స్టేబుల్ బాల్‌రాజు అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు ప్రజ లకు, వాహన దారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు మాట్లా డుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహన దారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడంవల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుం దన్నారు. జాగ్ర త్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్‌పోలీసులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో ..
అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ -అలంపూర్

అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో వ్యవస్థాపకురాలు కళ్యాణమ్మ జన్మదినోత్సవం, బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన, విద్యార్థుల గీతాలాపన, సంప్రదాయ నృత్యాలు, నాటక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పీ.నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల క్రమ శిక్షణే దేశ పురోగతికి మార్గమని, విద్యార్థులు స్వేచ్ఛగా విద్య నేర్చుకుంటేనే సమసమాజ అభివృద్ధి చెందు



తుందని అన్నారు. కళ్యాణమ్మ గుడులు ఎంత పవిత్రమైనవో ఉన్నతమైనవో, బడులు అంతే శ్రేష్టమైనవని చెప్పేవారని గుర్తు చేశారు. పిల్లలు సమాజంలో ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదు అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో బాలల దినోత్సవం ప్రాధాన్యతను, నెహ్రూ జీవిత విశేషాలను ఉపన్యాసాలతో వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని పాఠశాల డైరెక్టర్ కె.రవిప్రకాష్ అభినందించారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాస్మియా మృతి



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన భాస్మియా (68) శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి కుర్తిరావల్ చెర్వు సినియర్ కాంగ్రెస్ నాయకులు బాసుమియా అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోశారు. మాజీ మంత్రి సమర సింహ రెడ్డి మాజీ కో- ఆప్షన్ సభ్యులు మహబూబ్ అలీ అన్న బాసుమియా గతంలో సవ మాజీ మం త్రికి అతి సన్నిహితంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవ లు చేసిన వ్యక్తి. దీంతో మాజీ మత్రి అంత్య క్రియలకు హాజరు కావడం సంతోషమని కుటుంబ సభ్యులు తెలిపారు.

భౌతికకాయనికి నివాళులు..

మండలంలోని కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన భాస్మియా (68) శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబగద్వాల కాంగ్రెస్ సీనియర్ నాయ కులు, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి వారి స్వగృహానికి చేరుకొని ఆయన భౌతిక కాయనికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరా మర్శి ంచారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

మండలంలోని రాయపురం గ్రామానికి చెందిన గొల్ల గోపన్న అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాస హనుమంతు నాయుడు వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట రాజు నాయుడు, రాయపురం వీరేష్, ఎస్. రాము, నరసింహులు, వెంకటేష్, నల్లగట్టు రాముడు ,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





మకర తోరణం ప్రతిష్టాపన



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ బారం బాయి దగ్గర నీలకంఠ స్వామి మందిరం కురిహిని శెట్టి జాంద్రా సమాజం ఆధ్వర్యంలో శుక్రవారం మకర తోరణం ప్రతిష్ఠించారు. ఈ మకర తోరణం కీర్తిశేషులు ఘట్టప్ప చిన్నమ్మ, రాములు (చౌదర్ గూడెం) జ్ఞాపకార్థం కుమారులు, కుటుంబ సభ్యులు స్వామి వారికి మకర తోరణం చేయించారు. ఈ కార్యక్రమంలో న్యూ పవన్ మెడికల్ అండ్ ఏజెన్సీస్, బందగి చంద్రశేఖర్, రత్న బాయి బాల్ రాజ్, కసా రాములప్ప, బందగి శ్రీకాంత్, ఘట్టప్ప గారి శ్రీనివాస్ దంపతులు, ఘట్టప్ప మల్లికార్జున్, రుమాండ్ల చంద్రకాంత్, దూలం భాస్కర్, దూలం దత్తప్ప కుల పెద్దలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మకర తోరణం దాతలకు వారి కుటుంబ సభ్యులకు కుల పెద్దలందరూ ధన్యవాదములు తెలియజేశారు.

కార్తీక వనభోజనం



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో మాదాసి కుర్వలు కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా ఉసిరి చెట్టుకు దీపాలు వెలిగించి పూజ చేసిన అనంతరం వన భోజనాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుసూరు క్రిష్ణ చైతన్య మాట్లాడుతూ మాదాసి కురువలు 15 సంవత్సరాల నుంచి వనభోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ కార్తీక వన భోజనాలకు మాజీ ఎంపీటీసీ సౌభాగ్య లక్ష్మి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మి దేవమ్మ, కూసూరు లక్ష్మి కూసూరు అరుణ, నర్మద, వరలక్ష్మి, కూసూరు క్రిష్ణ చైతన్య, ధన్నాడ సరోజ, రంగళి పద్మమ్మ, ధన్వాడ చెన్నమ్మ, ఉచోల లక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అధిక అద్దె కోసం..
ఆశపడితే అసలుకే మోసం

- యజమానులను నిండాముంచిన 'లేడి'

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కిరాయి వాహనాలకు అధిక అద్దె వస్తుందన్న యజమానులకు అసలుకే మోసం వచ్చిన సంఘటన జోగులంబ గద్వాల జిల్లా ఉండల్లి, అల్లంపూర్, మానవపాడు మండలాల్లో చోటుచేసుకుంది. కిరాయికి వాహనాలను అద్దె కి పెట్టుకుంటామని ఆశ చూపి వాటిని వేరే రాష్ట్రాల్లో ఇతరులకు కుదువ పెట్టి మోసం చేసిన కిలాడి లేడీ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ కు చెందిన ఓ మహిళ చేతిలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉండవల్లి, మానవపాడు, అలంపూర్ మండలాలకు చెందిన 15 మంది ఫోర్ వీలర్స్ ఓనర్లు మోసపోయారు. హైదరాబాద్లోని టెలీకాం నగర్‌కు చెందిన మహిళ రియల్టర్లకు, ఐటీ కంపెనీలకు, ఎయిర్ పోర్ట్ పనులకు వెహికల్స్ కిరాయి కావాలని నమ్మించి వాటిని కిరాయి పెట్టాక ఇతర రాష్ట్రాల వారికి కుదువపెట్టి మోసం చేసింది.

రోజుకు 2,500 కిరాయి పేరుతో..

తన దగ్గర వాహనాన్ని అద్దెకు పెడితే రోజుకు రూ.2,500 కిరాయి ఇస్తానని నమ్మబలికింది. కిరాయి బాగానే వస్తుందని చెప్పి గద్వాల జిల్లాలోని పలు మండలాలకు చెందిన 15 వాహనాల యజమానులు ఆమెకు అద్దెకు ఇచ్చారు. ముందుగా వాహనాలకు సంబంధించిన ఫొటోలు, డాక్యుమెంట్లు తీసు కొని అడ్వాన్స్‌గా ఒక్కో వాహనానికి రూ. 10 వేల నుంచి రూ.40 వేల వరకు ఇచ్చింది. ఆతర్వాత ప్రతి నెలా డబ్బులు ఇస్తానంటూ అగ్రిమెంట్ చేసు కుంటుంది. ఒకసారి ఆమె చేతిలోకి వాహనం పోయిందంటే ఇక అంతే సంగతులు. అడ్వాన్స్ తోనే మురిసిపోవాల్సిందే. కిరాయి మాట దేవుడెరుగు ఈ రోజు రేపు అంటూ కాలయాపన చేస్తూ రోజులు, నెలలు, ఏండ్లు గడిపేసిందని బాధితులు వాపోతున్నారు.

జీపీఎస్, టోల్ గేట్ల ద్వారా గుర్తింపు..

గద్వాల జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా ఆమెకు వెహికల్స్ కిరాయికి ఇచ్చినట్లు తెలుస్తోంది. నెలనెలా కిరాయి ఇవ్వకపోవడం, తవ వెహికల్స్ కర్నాటక, మహారాష్ట్రలో తిరుగుతున్నట్లు టోల్ గేట్లు, వెహికల్ కు ఉన్న జీపీఎస్ ద్వారా ఓనర్లు గుర్తించారు. ఈ విషయంపై ఆమెను నిలదీస్తే పని మీద అక్కడికి వెళ్లారని, వచ్చిన వెంటనే కిరాయి ఇస్తానంటూ బుకాయిస్తూ వచ్చింది.కొందరికి కిరాయి వేద్దామంటే మీ కేవైసీ అప్డేట్ కాలేదని దబాయించేది.

తెలిసిందిలా..

ప్రతిరోజు అబద్దాలు చెబుతుండడంతో విసుగెత్తిన ఓనర్లు వెహికల్స్ తిరుగుతున్న ప్రాంతాన్ని జీపీఎస్ ద్వారా గుర్తించి అక్కడికి వెళ్లడంతో ఈ వ్యవహారం బయటపడింది.వెహికల్స్‌ను తాము రూ.3 లక్షలకు కుదువ పెట్టుకున్నామని, వెహికల్‌పై చెయ్యి వేస్తే ఊరుకోమని బెదిరించారని బాధితులు వాపోయారు. ఏమైనా సమస్య ఉంటే వెహికల్ ఎవరికి ఇచ్చారో, వారితో మాట్లాడుకోండని దౌర్జన్యం చేశారని పేర్కొన్నారు. ఇలా ఒక్కో వెహికల్ ను రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షలకు కుదువ పెట్టి పెద్ద ఎత్తున డబ్బు సొమ్ము చేసుకుంది. మహిళ చేతులు మోసపోయామని గ్రహించి ఓనర్లు మంగళవారం రాయదుర్గం పీఎస్‌లో కంప్లైంట్ చేశారు. ప్రస్తుతం జిల్లాకు చెందిన రెండు వెహికల్స్‌ను ట్రేస్ చేశారని, మిగిలిన వెహికల్స్‌ను పోలీసులు ట్రేస్ చేసే పనిలో ఉన్నారని బాధితులు తెలిపారు. ఇలా ఎవరూ మోసపోవద్దని బాధితులు కోరారు.

పకడ్బందీగా ..

గ్రూప్- 3 పరీక్షలను నిర్వహించాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో నిర్వహి ంచనున్న గ్రూప్-3 పరీక్షలను పకడ్బ ందీగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు.జిల్లాలో నిర్వహించే గ్రూప్-3 పరీక్షలకు హాజరయ్యే అభ్య ర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాటు చేసిన 25 పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచుతూ వెలుతురు, ఫర్నిచర్, ఫ్యాన్లు ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని తెలిపారు. 17వ తేదీన 2 సెషన్లు, 18న ఒక సెషన్ ఉంటా యని, పరీక్ష కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, చేతి గడియా రాలు, మొబైల్ లకు అనుమతి ఉండదని, అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఆర్.టీ. సీ అధికారులు సమయానికి బస్సులు నడిపించాలని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల ప్రకారం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అభ్యర్థులను మొదటి పేపర్ కు ఈ నెల 17వ తేదీన ఉదయం 8.30 గంటలకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, రెండవ పేపర్ మధ్యా హ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు పరీక్ష ఉం టుందని తెలిపారు.ఉదయం పరీక్షకు 9.30 గంటలకు గేటు మూసివేయడం జరుగుతుందని, పరీక్ష సాగుతున్న సమయంలో ప్రతి అరగంటకు ఒకసారి షార్ట్ బెల్, పరీక్ష ముగిసే 5 నిమిషాల ముందు షార్ట్ బెల్, పరీక్ష ముగిసే సమయానికి లాంగ్ బెల్ మోగిస్తారని తెలిపారు. 18వ తేదీన ఒక పేపర్ ఉంటుందని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, ఈ పేపర్‌కు మొదటి రోజు ఉదయం పేపర్ నిబంధనలు వర్తిస్తాయని తెలి పారు. 9.30 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ సమయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట ఎలాంటి ఎలెక్ట్రానిక్ పరికరాలు, చేతి గడియారాలు, మొబైల్ లు తీసుకురాకూడదని తెలిపారు.

కాలంచెల్లిన బస్సులతో పరేషాన్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఫిట్నెస్‌లేని బస్సులను నడిపిస్తుండటంతో ప్రయాణికులు పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. కాలం చెల్లిన బస్సులను ఆర్టీసీ అధికారులు లాభాల కోసం రోడ్లపైకి తీసుకొస్తున్నారు. బస్సులు ఊరు దాటకముందే ఆగిపోతుండడంతో ప్రయాణికులు పరేషాన్‌లో పడుతున్నారు.శుక్రవారం గద్వాల ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆయిజకు బయలు దేరిన బస్సు మేళ్ల చెరువు చౌరస్తా దాటగానే ఆగిపోయింది. అందులో దాదాపు 60 నుంచి 70 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. బస్సు అకస్మాత్తుగా ఆగిపోవడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురయ్యారు. ఆర్టీసీ డీఎం, సీఐలకు ఫోన్ చేసి ప్రయాణికులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. అయినా ప్రయాణికులను పట్టించుకున్న పాపాన పోలేదు. బస్సు ఆగిన తర్వాత గద్వాల బస్టాండ్ నుంచి అయిజ కు వెళ్లే బస్సులు కూడా కెపాసిటీకి మించి రావడంతో ప్రయాణికులను చూసి వచ్చిన బస్సులు ఆగకుండా వెళ్లిపోయాయి. దీంతో ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురయ్యారు. ఆర్టీసీ అధికారులకు లాభార్జన మీద ఉన్న దృష్టి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలనే దృష్టి లేకపోవడం దురదృష్టకరమని ప్రయాణికులు వాపోయారు. ఆర్టీసీ అధికారులు ఇప్పటికైనా ఫిట్నెస్ కలిగిన బస్సులను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ముమ్మరంగా సభ్యత్వ నమోదు





నవతెలంగాణ - ధరూర్

అఖిలభారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జెడ్పీ మాజీ చైర్పర్సన్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సరిత తిరుపతయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డీఆర్ శ్రీధర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రంలోని మొబైల్ యాప్‌ద్వారా మహిళలు సభ్యత్వం నమోదు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు పోతుందని , దీంతో మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ తదితర పథకాలను వివరించారు. అలాగే ధరూర్ మండలంలోని మర్లబీడ్, ఓబు లోనిపల్లి గ్రామాలలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మొబైల్‌యాప్ ద్వారా మహిళలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు అనేక సంక్షేమ పథకాలనుంచి తీసుకొచ్చి అమలు చేస్తున్నట్లు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. మహిళా సభ్యత్వం ద్వారా మహిళలను రాజకీయ ఆర్థిక, విద్యాసామాజికంగా ఎదుగుదలకు తోడ్పాటు ఇస్తుందన్నారు.ఆయా కార్యక్రమాలలో డీఆర్ శ్రీధర్ తనయుడు డీ ఆర్ శ్రీహర్ష రాములు, గోసి గోవిందు, డీ. శ్రీనివాసులు, చాకలి పరుశరామ్, మాజ్, మహబూబ్, కాంగ్రెస్ మండల నాయకులు మాజీసింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి, కుర్వ శ్రీనివాసులు, టీపీసీసీ గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి, ఓబులోనిపల్లి పరుశరాముడు, రాము, నర్సింహులు, సవారన్న, రిల్ల నర్సింహులు,బోజ్జన్న,పెద్ద పరుశరాముడు, కర్రె నర్సింహులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక శోభ



నవతెలంగాణ - ధరూర్

మండలపరిధిలోని కోతులగిద్ద గ్రామంలో భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణేశ్వర స్వామి ఆలయంలో మహిళలు భక్తులు పూజలు నిర్వహించి,గ్రామ సమీపంలోని ర్యాలంపాడ్ రిజర్వాయర్‌లో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి నీటిలో వదిలి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీనివాసరావు మాట్లాడుతూ మహా శివునికి అత్యంత ప్రీతకరమైన ఈ కార్తికమాసంలో అతి పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున ఆ మహా శివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ - గట్టు

భవిష్య భారత్ ఎల్ టీ ఐ మైండ్ ట్రీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండ లంలోని గొర్లఖాన్‌దొడ్డి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమం లో 230 పిల్లలకి పరీక్షలు నిర్వహించగా 10 మంది పిల్ల లు పాయింట్‌తో ఉన్నట్లు గుర్తించి తగిన సూచనలు చేస్తూ కంటి చుక్కల మందులను అందజేశారు. భవిష్య భారత్ డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ బాలరాజు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు అవసరమైన చోట నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం యోగేశ్వర్, ఆప్తోల్మిక్ అసిస్టెంట్ రుబీనా, ఫార్మసిస్ట్ జీలని, స్టాఫ్ నర్స్ రాగిణి, సామజిక సమన్వయ కర్త పరమేష్ , పిల్లలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుల త్యాగాలు వెలకట్టలేనివి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రాజెక్టుల నిర్మాణంలో రైతుల త్యాగాలు వెలకట్ట లేనివని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండ లంలోని రేకులపల్లి గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం తరపున నష్టపరిహారంగా ప్రభుత్వం తరపున రైతులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నష్టపరిహారం చెక్కులు అందజేశారు. 90 మంది రైతులు భూములు కోల్పోతే మొదటి విడతగా 46 మంది రైతులకు రూ.5 కోట్ల 40 లక్షల నష్ట పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం కృష్ణమ్మ వరదలతో రేకులపల్లి గ్రామంలో సమీపంలోని జెన్కో దగ్గర 67 ఎకరాల వరకు రైతులు తమ భూములను కోల్పోవడం జరిగిందని, దాదాపుగా 90 మంది రైతులు తమ భూములను త్యాగం చేసి జెన్కోలో విద్యుత్ ఉత్పత్తికి సహకరించినందుకు ప్రస్తుతం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కావడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు భూమిని ఎంతో పెద్ద మనసుతో ఆనాడు భూమిని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందన్నారు. జెన్కో అధికారులతో పలుమార్లు కలిసి మాట్లాడి భూమిని కోల్పోయిన రైతులను ఆదుకోవాలని వారికి ఏదో రూపంలో ప్రభుత్వం వారికి నష్ట పరిహారం అందించాలని కోరడం జరిగిందని, ఈ మేరకు.. ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి ఏడు లక్షలు కేటాయించినట్లు పేర్కొ న్నారు.ఏడు లక్షల రూపాయలు కూడా తక్కువని , ప్రస్తుత భూమి విలువ ధర రూ.30 నుంచి 40 లక్షలు విక్రయం అవుతుందని తెలి పారు. మీత్యాగం ఎప్పటికీ మరువ లేనిదని కొని యా డారు. మొదటి విడతలో భాగంలో రేకుల పల్లి గ్రామానికి చెం దిన రైతులకు 46 మందికి రూ.5 కోట్ల 40 లక్షల ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిం చినట్లు తెలి పారు. అదేవిధంగా త్వరలో మిగిలిన వారికి కూడా ప్రభు త్వం తరపున నష్టపరిహారం హార్థిక సహాయం వచ్చే విధంగా ప్రభుత్వం తరపు నుంచి కృషి చేస్తామని పేర్కొన్నారు. మీ త్యాగం వల్లనే విద్యుత్ సరఫరా అవు తోంది. గద్వాల నియోజకవర్గం ప్రజల తరపున మీకు ధన్య వాదాలని రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, తహసీల్దార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై విచారణ చేపట్టాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రిజర్వాయర్ల కింద భూమి కోల్పోయిన నిర్వాసితులకు రావలసిన నష్టపరిహారాన్ని, ముంపు గ్రామాలకు సంబంధం లేని వారు నష్టపరిహారం పొందిన వారిపై విచారణ చేపట్టి రికవరీ చేయాలని నడిగడ్డ హక్కులపోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రిజర్వాయర్ల కింద భూమిని కోల్పో యిన భూ నిర్వాసితుల పేరు మీద మరొకరు నష్టపరిహారాన్ని పొందడం , కొంతమంది డబుల్ క్లెయిమ్ చేయడం, అలాగే ముంపు గ్రామాల కింద సంబంధం లేని వారు గుడిసెలు వేసుకొని ప్రభుత్వం నుంచి క్లెయిమ్ పొందిన వారిపై చట్టపరంగా విచారణ చేసి రికవరీ చేయాలని అన్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై, వారికి సహకరించిన అధి కారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత కొన్ని రోజుల క్రితం నెట్టెంపాడు రిజర్వాయర్,జూరాల హైడల్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితుల పేరిట దాదాపు రూ.3 కోట్లకు పైగా న్యాయస్థానంలో పనిచేస్తున్న సూపరింటెండెంట్ అక్రమంగా కాజేసిన విషయం జిల్లా న్యాయాధికారికి తెలియడంతో హైకోర్టు దృష్టికి తీసుకెళ్లి కేసు నమోదు చేయించడంతో వాస్తవాలు బయటికి వచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయధికారికి ధన్యవాదాలు తెలియ జేసు కుంటూనే ఇంకాచాలా రిజర్వాయర్ల కింద భూ మి కోల్పోయిన నిర్వాసితుల నష్టపరిహారాన్ని కొంత మం ది నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టు కొని కాజేశారని, అలాగే ముంపునకు గురైన గ్రా మాల్లో సంబంధం లేని వ్యక్తులు ఆ గ్రామాల్లో గుడిసెలు వేసి నష్టపరిహారాన్ని పొందారని, అలాంటి వారిపై సహకరించిన అధికారులపై చట్టపరంగా విచారణ చేపట్టి రికవరీ చేయాలని, అంతేకాకుండా భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా వీరిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ రకమైన అక్రమాలకు పాల్పడిన వారిపై వాస్తవాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా భవిష్యత్‌లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యచరణ చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, శ్రీనివాస్ యాదవ్, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు నాయుడు, గోపాల్,మీసాల కిష్టన్న, వీరేష్,హనుమంతు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతి



నవతెలంగాణ - మల్దకల్

అభివృద్ధి పేరుతో తమ భూములు లాక్కోవాలని చూస్తున్నారని ఇథనాల్ భూ బాధిత రైతులు శుక్రవారం గద్వాలలోని ఆమె నివాసంలో ఎంపీ డీకె. అరుణను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాజోలి (మం) పెద్ద ధన్వాడ, మాన్దొడ్డి, చిన్న తాండ్రపాడు, వేణిసోంపురం,కేశవరం, తుమ్మిళ్ల, పచర్ల, చిన్న ధన్వాడ, రాజోలి గ్రామల పరిసరాల్లో ఇథనాల్ పరిశ్రమ ఈ పరిశ్రమ వస్తే తమ గ్రామాలకు రేడియేషన్ సమస్యలు వస్తాయని బాధిత గ్రామాల రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించి ఎంపీ వెంటనే కలెక్టర్ తో ఫోన్ లో మాట్లడి వివరాలు అడిగి తెలుకున్నారు. ఇథనాల్ పరిశ్రమకు కేంద్రమే అనుమతి ఇచ్చిందంటూ వస్తున్న ఆరోపణలపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇథనాల్ పరిశ్రమ కోసం రాష్ట్ర ప్రభు త్వం ప్రపోజల్ పెట్టకుండానే కేంద్రం అనుమతి ఇస్తదా..? వ్యవసాయ భూములలో పరిశ్రమలు పెట్టాలని ఎవరూ అనుమతించరు అని అన్నారు. పూర్తిస్థాయి డీపీఆర్ పంపాలని కలెక్టర్‌ను కోరారు. బాధితులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దని ఎంపీ ఆదేశించారు.

మిషన్ భగీరథ పైపులైన్ ధ్వంసం

- వృథాగా పారుతున్న నీరు



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం, ధరూరు మండలం,కోతుల గిద్ద స్టేజి సమీపంలో పెట్రోల్ బంకు వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసమైంది. దీంతో నీరు మొత్తం వృథాగా పారు తోంది. మిషన్ భగీరథ అధికారులు ఇట్టి విషయాన్ని గమనించి ధ్వంసమైన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టి వృథాగా పోతున్న నీటిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎంపీడీవోకు వినతి



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ఎంపీడీవోకు ఎమ్మార్పీఎస్ మల్దకల్ మండల అధ్యక్షులు తిమ్మన్న మాదిగ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే పారదర్శకంగా చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మల్దకల్ ఎంపీడీఓకు వినతి పత్రాన్ని అందజేశారు. మల్దకల్ మండలంలో బీసీ (బి) గ్రూపులోని కురుబ కులానికి చెందిన వారు ఎస్సీ లమని మాదాసి కురువ, మాదారి కురువ లమని తప్పుడు సమాచారం ఇచ్చే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీడీఓ గారికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీని యర్ నాయకులు అడ్డాకుల మోషన్న మాదిగ మాట్లా డుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అప్పటి కలెక్టర్ టీకే శ్రీదేవి ఈ ప్రాంతంలో మదాసి కురువ, మదారి కురువలు లేరని ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఆమె స్వయంగా ఈ ప్రాంతంలో పర్యటించి మాదాసి కురువ, మాదారి కురువలు లేరని అట్టి సర్టిఫికెట్స్ తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అట్టి సర్టిఫికెట్స్ ను రద్దు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తుచేశారు. అక్రమంగా తీసుకొచ్చిన జీఓ నెంబర్ 19 ను రద్దు చేయాలని కోర్టులో కేసు వేయడం జరిగిందని, అట్టి కేసు విచారణలో ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే మాదాసి, మాదారి కురువలు ఉన్నారు.. వారి జీవన స్థితిగతులు వేరు..వీరు నివాసం కొండ గుహల్లో నివసిస్తూ సంచార జాతులుగా ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కులగణన సర్వే పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జమ్మన్న మాదిగ , అమృత్ కుమార్ మాదిగ, కృష్ణ మాదిగ , శివ మాదిగ, దేవేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని తారాపురం గ్రామంలో మారెమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన చేతిరాళ్ల పోటీలలో మొదటి విజేత మాల్యాబాద్ నిజం రూ. 6016లను ,రెండవ విజేత కుక్కునూరు అంపయ్య రూ. 4016లను ,మూడో విజేత ఎల్లం దొడ్డి రాముడు రూ.3000లు, నాలుగో విజేత బలిగేరా హనుమంతు రూ.2000 వేలు, ఐదో విజేత రూ.1000ల నగదును జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంత నాయుడు అందజేశారు. అంతకుముందు, మారెమ్మ అవ్వను పార్టీ నాయకులు గ్రామ స్తులతో కలిసిదర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తారపురం శివప్ప, ఎస్.రాము, ఎల్లందొడ్డి రాజు నాయుడు, గొర్ల తిమ్మప్ప,ఎనుముల నర్సిరెడ్డి,రవి గౌడ్, సోమేశ్, మహేష్, కడియాల నరసింహులు, వల్లమయ్య ఆంజనేయులు, కావాలి రాముడు, తదితరులు పాల్గొన్నారు.

లేనిపోని ఆరోపణలు చేయడం తగదు

- బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బీఆర్ఎస్వీ నాయకులపై కాంగ్రెస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం తగదని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య అన్నారు. శుక్రవారం ఐజ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అలంపూర్ నియోజకవర్గ ప్రజల వైపా? కార్పొరేట్ శక్తుల వైపా? అని ప్రశ్నించారు. ప్రజల వైపు అయితే స్పష్టంగా పెద్ద ధన్వాడ గ్రామం దగ్గర ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ ని రద్దు చేస్తామని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను ప్రకటన చేయించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ కి అలంపూర్ నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలే ముఖ్యం అందుకే మా ఏమ్మెల్యే విజయుడు రైతులతో కలిసి ధర్నా చేసి స్పష్టంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మా పార్టీ ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కూడా ఫ్యాక్స్ ద్వారా వ్యతిరేకిస్తున్న లెటర్‌ని పంపడం జరిగిందన్నారు. ప్రజలకు ఉపయోగపడే వంద పడకల ఆసుపత్రిని ఉపయోగములకు తేవాలని కోరారు.అయిజ మండలకేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, మల్లమ్మ కుంట, జులకల్ వల్లూరు రిజర్వాయర్లను ప్రారంభించాలన్నారు. అలంపూర్ చౌరస్తాలో బస్ డిపో ని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు గాలికి వదిలేసి విహారయాత్రలు చేస్తూ ఢిల్లీకి మూటలు మోస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజల పరిపాలన మీద సోయి లేదన్నారు. ఈ సమా వేశంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, మైబు, అనిల్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు



నవతెలంగాణ- అలంపూర్

కార్తీక పౌర్ణమి కావడంతో ఐదవ శక్తిపీఠం జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర ఆలయాలకు శుక్రవారం మహిళలు ఆలయాలకు అధిక సంఖ్యలో పాల్గొని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుంగభద్రా నదిలో స్నానాలు చేసి కార్తీకదీపాలు వెలిగించారు. ఆలయాలకు వచ్చే యాత్రికుల కోసం వారికి అవసరమయ్యే ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్ తెలిపారు.

ఆలయానికి రూ.వేల విరాళం



గట్టు : అంబా భవానీ ఆలయానికి శుక్రవారం రూ.5000లు నడిమింటి ఎల్లమ్మ , క్రీ.శే. నడిమింటి తిమ్మప్ప ఎస్ ఎస్ కె సమాజ్‌లు శుక్రవారం విరాళం అందజేశారు.అనంతరం ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. విరాళం ఇచ్చిన వారికి , వారి కుటుంబ సభ్యులకు అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గట్టు అంబా భవానీ ఆలయం కమిటీ సభ్యులు తెలిపారు.